


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

















పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 15-01-2026

## మండల స్థాయి సెటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

దొర్నిపాడు జనవరి 14 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల స్థాయి సెటిల్ బ్యాడ్మింటన్ పోటీలనునిర్వహిస్తున్నట్లు ప్రముఖ న్యాయవాది సీనియర్ టిడిపి నాయకుడు కాకర్ల రమేష్ చౌదరి తెలిపారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల మస్తాన్ స్వామి దర్గా ఆవరణ యందు 15వ తేదీ రాత్రి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు పోటీలలో పాల్గొను క్రీడాకారులు 200 రూపాయలు ప్రవేశం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు, ఆర్గనైజర్ మాట్లాడుతూ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 5000 రెండో బహుమతి 3000 నాలుగో బహుమతి 2000 రూపాయలు రమేష్ చౌదరి చేతుల మీదుగా అందజేస్తారని శ్రీనివాసులు తెలిపారు, పోటీల్లో పాల్గొన దలచినవారుఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను 9951245320, 970 3835966 784240 2006 మరిన్ని వివరాల కొరకు సంప్రదించాలన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా వంక దారి శ్రీనివాసులు



రుద్రవరం. పల్లె వెలుగు :

రుద్రవరంలోని శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా వంకదారి శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సంఘం నూతన అధ్యక్షుడిగా వంకదారి శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించగా, ఉపాధ్యక్షుడిగా నల్లగట్ల వెంకటేశ్వర్లు (క్లాత్), కోశాధికారిగా నల్లగట్ల వెంకట సత్యనారాయణ, మరియు కార్యదర్శిగా పాలూరు వెంకట సుబ్రహ్మణ్యం రావు లను ఎంపిక చేశారు. గౌరవ సలహాదారులుగా ఎల్.వి. రంగనాయకులు, గంగిశెట్టి తిమ్మయ్య, చోళవేటి వెంకట శెట్టి వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా బైసాని నాగేశ్వరరావు, నల్లగట్ల సుబ్బనరసయ్య, మల్లెల ప్రసాద్, నల్లగట్ల వెంకట సుబ్బనరసయ్య, బింగుమల్ల సురేష్, జూటూరు మోహన్ కృష్ణ , బోనగిరి కృష్ణమూర్తి, ఈపూరి రమణ, సగలా రామాంజనేయులు, రాచమడుగు సతీష్, మరియు బింగుమల్ల నాగేంద్రలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ, వాసవి మాత ఆశీస్సులతో సంఘ సభ్యులందరి సహకారంతో, ఎటువంటి పక్షపాతం లేకుండా దేవాలయ అభివృద్ధికి మరియు సంఘం బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం , ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు: బీజేపీ నేత రవితేజ




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలతో పాటు, ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలందరికీ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (జుజ వీవఎఎవతీ) రవితేజ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. అలాగే బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు అందరూ పండుగ వాతావరణాన్ని ఉత్సాహంగా ఆస్వాదించాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరారు. ఈ మకర సంక్రాంతి అందరికీ శుభాలను చేకూర్చాలని ఆయన ఈ సందర్భంగా ప్రార్థించారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు వ్యవసాయ. రైతు కార్మిక నల్ల చట్టాలను రద్దు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ (పి పి పి) విధానాన్ని విరమించుకోని 509.847. జీవోలను ఉపసంహరించుకోవాలి**






పల్లె వెలుగు నంద్యాల రూరల్.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో. భోగిమంటల్లో జీవోలు దగ్ధం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా నూతన చట్టం జి రాంజీ పేరుతో తెచ్చిందని, రైతులకుఇచ్చిన హామీ అమలు పరచకుండా గిట్టుబాటు ధర కల్పించకుండా నూతన చట్టం తీసుకురావడం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ ఆపాలని, తెచ్చిన నల్ల చట్టాల జీవో కాపీలను భోగి మంటలలో వేసి దగ్ధం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, స్థానిక సిపిఐ ప్రజా సంఘాల నాయకులు పద్మ, లక్ష్మక్క, శ్రీనివాసులు, వీరేష్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పని పొందడాన్ని హక్కుగా మార్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పక్కన పెట్టాలని నిర్ణయించడం పేదలపై కేంద్ర ప్రభుత్వం చేసిన క్రూర దాడి. దాని స్థానంలో పరిమిత నిధులతో అరకొరగా ఉపాధి కల్పించడానికి అవకాశం కల్పించే వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) (విబిజి-ఆర్ఎఎంజి) అనే కొత్త పథకాన్ని అమలు చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిండము దుర్మార్గమైన చర్యని అన్నారు. రైతులకు నష్టం కలిగించే 2025 నూతన చట్టాన్ని తేవడం కార్మికులకు 44 ఉన్న చట్టాలను 4 చట్టాలుగా రూపొందించడం వ్యవసాయ రైతు కార్మిక హక్కులను కాలరాస్తూన్నదని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం తెచ్చిన ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు జీవో నెంబర్ 590.847.లను తీసుకువచ్చి పేద విద్యార్థులు చదువుకునే హక్కు కూడా లేకుండా చేయడం బాధాకరమని అన్నారు . ఇలాంటి నల్ల చట్టాలను తీసుకొస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యవసాయ కార్మిక రైతు అందరూ ఏకమై దుర్మార్గమైన ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని అన్నారు.దేశంలో వామపక్షాల మద్దతుతో దేశాన్ని పాలించిన తొలి యుపిఎ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించిందని దేశ వ్యాప్తంగా 50 నుండి 60 శాతం వరకు మహిళలే పాల్గొన్నారని గణాంకాలు చెబుతున్నాయని, ఇది వారి సాధికారతకు మార్గం వేసిందని, ఈ నూతన చట్టం ద్వారా మహిళలకు ఉపాధి పనులు దక్కకుండా గ్రామీణులను కరువు కాటకాలు విరుచుకుపడినప్పుడు అండగా ఉంటుందని అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో, వ్యవసాయ పనుల్లో కూలీ రేట్లకు అనేక రాష్ట్రాల్లో 'ఉపాధి' పనుల ద్వారా నీటి పారుదల సౌకర్యాలు కల్పించారని, చెరువులు, బావులు, రోడ్లు నిర్మించారని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నూతన చట్టాలు తెచ్చి పాత చట్టాలను నీరుగార్చే కుట్రలు చేస్తున్నదని బిజెపి ప్రభుత్వానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వము తందాన తానా అంటూ భజన చేస్తూ విద్యా హక్కును కల రాస్తున్నారని ఇలాంటి ప్రజా వ్యతిరేకల విధానాలను లభిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తరిమికొట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## రామ్ జిగ్నేష్ గన్ చేతపడితే గురి తప్పదు

**బంగారు పథకాలు ఇతనిసొంతం కావాల్సిందే నాలుగు బంగారు పతకాలు రెండు కాంస్యం పథకాలు**





దొర్నిపాడు జనవరి 14పల్లె వెలుగు న్యూస్

రామ్ జిగ్నేష్ గన్ చేతపడితే గురి తప్పదు రాష్ట్ర ,జాతీయ స్థాయిలో బంగారు పతకాలు ఇతని సొంతం కావాల్సిందే ఇతడేదొర్నిపాడు మండలంలోని బురారెడ్డి పల్లె గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది, సీనియర్ టిడిపి నాయకుడు, కాకర్ల రమేష్ చౌదరి బామ్మర్ది రవి కాంత్ ,నాగమణి దంపతుల కుమారుడు రామ్ జిగ్నేష్ చదువులో రాణిస్తూ రైఫిల్ షూటింగ్ పై ఆసక్తితో ఏకలవ్యుని వలె విద్యను నేర్చుకొని పోటీల్లో పాల్గొంటున్నారు ,2023 అండర్ 14 ఓపెన్ విభాగంలో బంగారు పతకం అందుకున్నాడు, 2023 రాజమహేంద్రవరం లో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఐ పోటీల్లో కాంస్యం, 2024 అక్టోబర్ లో కర్నూల్ లో జరిగిన జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 17 రైఫిల్స్ షూటింగ్లో స్వర్ణ పథకం, 2024 మధ్యప్రదేశ్ లోజరిగిన జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్య ఊహించాడు, 2025 కర్నూల్ ఆర్కే అకాడమీలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఓపెన్ సైట్ విభాగంలో బంగారు పతకం రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం, 2026 జనవరి 5 నుండి 9 వరకు మధ్యప్రదేశ్ లోనిభోపాల్ లో జరిగే గన్ షూటింగ్ లోజాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తల్లిదండ్రులు తెలిపారు ,రామ్ జిగ్నేష్ మాట్లాడుతూ గురువుల శిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహం మేనమామ రమేష్ చౌదరి ధైర్యం కలబోసుకుని గన్ షూటింగ్ లో రాణిస్తున్నానన్నాడు, రమేష్ చౌదరి మాట్లాడుతూ విద్యతోపాటు విలువిద్యల్లో కూడా మంచి నైపుణ్యాన్ని కనబరిచి పథకాలతో పాటు గ్రామానికి, తల్లిదండ్రులకు గురువులకు, మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని కోరుతున్నామన్నారు, దేశానికి పనికి వచ్చే మంచి ఉన్నతమైన ఉద్యోగం పొంది ఉన్నత శిఖరాలను చేరాలని ఆశిస్తున్నామన్నారు తండ్రి రవికాంత్ పాల్గొన్నారు.

## సకాలంలో అందరికీ వైద్యం



డి ఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 14:

వైద్య సిబ్బంది సకాలంలో పేద ప్రజలకు వైద్యం అందించాలని నంద్యాల జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారి వెంకటరమణ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ వెంకటరమణ ఆకస్మికంగా సందర్శించారు. వైద్య సిబ్బంది అందరూ సమయపాలన ను పాటించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ రికార్డులను ఆయన పరిశీలించారు. ప్రజలకు పంపిణీ చేసే వివిధ రకాల మందులను మాత్రలను కూడా ఆయన పరిశీలించారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రిపోర్ట్ ( ఈ హెచ్ ఆర్ ) ఎలా నమోదు చేస్తున్నారు అన్న విషయాలను గురించి ఫార్మసిస్టు సుబ్బారావును ప్రశ్నించారు. ఈ హెచ్ ఆర్ ఎలా నమోదు చేస్తున్నామన్న అంశాన్ని గురించి సుబ్బారావు డిఎంహెచ్వోకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. కొత్తగా కాంట్రాక్టు పద్ధతి పై నియమితులైన తిరుమలేశు బుధవారం విధులకు హాజరయ్యారు. ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని ల్యాబ్ టెక్నీషియన్ తిరుమలేశును ఆదేశించారు. ఇక్కడ పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ మధు నాయక్ ను వెంటనే రిలీవ్ చేయాలని వైద్యాధికారిని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఎలాంటి కొరత లేకుండా అన్ని పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వైద్య సిబ్బంది ప్రజలకు సేవలు అందించాలని డి ఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సవిత, ఫార్మసిస్టు సుబ్బారావు, స్టాఫ్ నర్స్ షాహిన్, లాప్ టెక్నీషియన్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499

# ఎమర్జెన్సీలా కాంగ్రెస్ పాలన

హైదరాబాద్/జహీరాబాద్/న్యూఢిల్లీ/హనుమకొండ టౌన్, జనవరి 14 :

ఒక చానల్ జర్నలిస్టులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ప్రతిపక్షాలు, జర్నలిస్టు సంఘాల నేతలు ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పండుగవేళ అర్ధరాత్రి జర్నలిస్టులను అరెస్టు చేయడం దారుణమని.. తెలంగాణలో కాంగ్రెస్ పాలన ఎమర్జెన్సీ రోజులను గుర్తుకుతెస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు.




# 2 కోట్ల మంది సిబ్బందితో భారత్‌లో ఎన్నికలు

**-ప్రపంచంలోనే ఇది అతిపెద్ద పోలింగ్ కసరత్తు**
**-బ్రెజిల్ పర్యటనలో వివరించిన సీఈవో సుదర్శన్‌రెడ్డి**

హైదరాబాద్, జనవరి 14 పల్లె వెలుగు

దేశవ్యాప్తంగా దాదాపు 97.9 కోట్ల మంది ఓటర్ల కోసం 2024-25లో జరిపిన ఎన్నికల్లో 2 కోట్ల మందికిపైగా సిబ్బందిని వినియోగించామని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల కసరత్తుగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. బ్రెజిల్ పర్యటనలో ఉన్న ఆయన.. రాష్ట్ర అధికారుల బృందం మంగళవారం బ్రస్సెల్స్‌లో ఎఫ్‌పీఎస్ ఇంటీరియర్ డైరెక్టర్ జనరల్ హెచ్‌ఈ అన్నబెల్ హొగెమాన్‌తో పాటు యూరోపియన్ పార్లమెంట్ ఉన్నతాధికారులను కలిసింది. ఈ సందర్భంగా మనదేశంలోని ఎన్నికల ప్రక్రియ గురించి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ఓటర్ల జాబితాను భారత్ నిర్వహిస్తోందని తెలిపారు.




# దాడి చేస్తే ప్రతీకారమే ట్రంప్‌నకు ఇరాన్ హెచ్చరిక

**-వెనక్కి తగ్గిన అమెరికా**
**-వైమానిక బేస్‌ల నుంచి సిబ్బంది ఉపసంహరణ**

దుబాయ్/దోహా: పల్లె వెలుగు



తమ దేశంపై అమెరికా దాడి చేస్తే ప్రతీకారం తప్పదని ఇరాన్ హెచ్చరించింది. దీనితో వాషింగ్టన్ ఓ అడుగు వెనక్కి వేసింది. అమెరికా మధ్యప్రాచ్యంలోని వైమానిక స్థావరాల నుంచి కొంతమంది సిబ్బందిని ఉపసంహరించుకుంది. ఈ విషయాన్ని బుధవారం అమెరికా అధికారవర్గాలు ధ్రువీకరించాయి. ఇస్లామిక్ రిపబ్లిక్ ఎదుర్కొంటున్న దేశీయ అశాంతిని అణచివేయడానికి ఇరాన్ నాయకత్వం ప్రయత్నిస్తున్నది. అయితే ప్రభుత్వ వ్యతిరేక నిరసనకారుల తరపున జోక్యం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదేపదే బెదిరింపు ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అమెరికాకు గట్టి సమాధానం ఇచ్చేందుకు టెహ్రాన్ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరిగిన ప్రాంతాల్లోని కీలక స్థావరాల నుంచి అమెరికా కొంతమంది సిబ్బందిని ఉపసంహరించుకోవడం గమనార్హం. ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా సైనిక జోక్యం జరిగే అవకాశం ఉందని యూరోపియన్ అధికారులు తెలిపారు. రాబోయే 24 గంటల్లో దీనిపై ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని ఓ ఇజ్రాయిల్ అధికారి తెలిపారు. అయితే దాని పరిధి, సమయాన్ని స్పష్టంగా చెప్పలేదు.

# ఎగసిన బంగారం ధరలు

న్యూఢిల్లీ పల్లె వెలుగు :


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భౌగోళిక ఆందోళనలను రెచ్చగొట్టడంతో పాటుగా మరోవైపు యుఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే సంకేతాలు బంగారం ధరలు ఎగిసిపడేలా చేస్తోన్నాయి. బుధవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.1,470పెరిగి రూ.1,44,150కు చేరింది. 22 క్యారెట్ల పసిడిపై రూ.1,350 ప్రియమై 1,32,150 వద్ద ముగిసింది. కిలో వెండిపై రూ.15,000 ఎగిసి రూ.2,90,000గా నమోదయ్యింది.



# ఉద్యోగులకు పండగొచ్చె..

-ఉద్యోగులు, పోలీసుల ఖాతాల్లో పెండింగ్ డీఏ, డీఆం
ఎరియర్లు
-ఒక్కొక్కరికి రూ.70 వేల నుంచి 80 వేల లబ్ధి
-5.70 లక్షల మంది ఖాతాల్లో నిధులు జమ చేసిన ఆర్థిక శాఖ


అమరావతి, జనవరి 14 పల్లె వెలుగు



సంక్రాంతి పండగ వేళ ఉద్యోగుల కుటుంబాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆనందాన్ని నింపింది. ఉద్యోగులు, పోలీసులకు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ, డీఆర్ ఎరియర్లు, సరెండర్ లీవుల మొత్తం వారి ఖాతాల్లో జమ అవుతున్నాయి. అదే విధంగా కాంట్రాక్టర్లకు పెండింగులో ఉన్న బిల్లుల మొత్తాన్ని కూడా జమ చేస్తున్నారు. భోగి పండగ రోజు ఈ మొత్తాలు జమ అవుతుండటంతో ఉద్యోగులు, పోలీసులు, కాంట్రాక్టర్లలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. డీఏ, డీఆర్ ఎరియర్స్ నిమిత్తం ఒక్కో ఉద్యోగి, పోలీసు ఖాతాలో రూ.70 నుంచి 80వేల వరకు జమ అవుతున్నాయి. పోలీసులకు అదనంగా సరెండర్ లీవులు, టీఏలు కూడా జమ అవుతున్నాయి. రిటైర్డ్ ఉద్యోగులకూ డీఏ, డీఆర్ బకాయిలు జమవుతున్నాయి. సుమారు 5.70 లక్షల మంది ఖాతాల్లో నిధులను ఆర్థికశాఖ జమ చేస్తోం ది. ఉద్యోగ, పోలీసు సంఘాలు ప్రభుత్వానికి, సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# అదరగొట్టిన యూనియన్ బ్యాంక్ ఫలితాలు

**-క్యూ3లో రూ.5,017 కోట్ల నికర లాభాలు**
**-తగ్గిన మొండి బాకీలు**
**-ఏడాదిలో 70 శాతం పెరిగిన షేర్ విలువ**





న్యూఢిల్లీ : పల్లె వెలుగు

ప్రభుత్వ రంగంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన తృతీయ త్రైమాసికం (క్యూ3)లో రూ.5,017 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలోని రూ.4,604 కోట్ల లాభాలతో పోల్చితే 9 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. గడిచిన త్రైమాసికంలో సంస్థ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 1 శాతం పెరిగి రూ.9.328 కోట్లుగా నమోదయ్యింది. 2025 డిసెంబర్ త్రైమాసికంలో యూనియన్ బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 79 బేసిస్ పాయింట్లు తగ్గి 3.06 శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు 31 బేసిస్ పాయింట్లు తగ్గి 0.51 శాతానికి పరిమితమయ్యాయి. బ్యాంక్ మొత్తం వ్యాపారం 5.04 శాతం పెరిగ్గా.. స్థూల అడ్వాన్సుల్లోనూ 7.13 శాతం వృద్ధి చోటు చేసుకుంది. మొత్తం డిపాజిట్లు 3.36 శాతం పెరిగాయి. 2025 డిసెంబర్ 31 నాటికి బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.22,39,740 కోట్లకు చేరింది.

# తగ్గిన ఇన్ఫోసిస్ లాభాలు

బెంగళూరు పల్లె వెలుగు :




దేశంలోనే రెండో అతిపెద్ద ఐటి సర్వీసుల కంపెనీ ఇన్ఫోసిస్ లాభాల్లో తగ్గుదల చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 2 శాతం తగ్గుదలతో రూ.6,654 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.6,806 కోట్ల లాభాలు సాధించింది. గడిచిన క్యూ3లో కంపెనీ రెవెన్యూ 9 శాతం పెరిగి రూ.45,479 కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ టోపాజ్ వేదిక ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అందిస్తోన్న వినూత్న పరిష్కారాలు, మార్కెట్ వాటాను స్థిరంగా పెంచడానికి దోహదపడ్డాయని ఇన్ఫోసిస్ సిఇఒ, ఎండి సలీల్ పరేఖ్ పేర్కొన్నారు.

# సమం చేశారు




జనవరి 14 పల్లె వెలుగు

రాజ్‌కోట్:
మూడు వన్డేల సిరీవీసలో సజీవంగా ఉండాలంటే కచ్చితంగా గెలవాల్సిన పోరులో న్యూజిలాండ్ అదరగొట్టింది. బౌలర్ల ప్రతిభకు తోడు, అద్భుత ఫామ్‌లో ఉన్న డారిల్ మిచెల్. యూపీ డామినేటర్స్ పంజాబ్ రాయల్స్ రెండో వన్డేలో భారత్‌పై కివీస్ విజయం. డారిల్ మిచెల్ సూపర్ సెంచరీ.రాహుల్ అజేయ శతకం వృధా మూడు వన్డేల సిరీవీసలో సజీవంగా ఉండాలంటే కచ్చితంగా గెలవాల్సిన పోరులో న్యూజిలాండ్ అదరగొట్టింది. బౌలర్ల ప్రతిభకు తోడు, అద్భుత ఫామ్‌లో ఉన్న డారిల్ మిచెల్ (117 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లతో 131 నాటౌట్) అజేయ శతకంతో వహ్వా.. అనిపించాడు. దీంతో బుధవారం భారత్‌తో జరిగిన రెండో వన్డేలో కివీస్ 7 వికెట్లతో ఘనవిజయం సాధించింది. సిరీవీసను 1-1తో సమం చేసింది. నిర్ణాయక ఆఖరి వన్డే ఆదివారం ఇండోర్‌లో జరుగుతుంది. కాగా.. 2017 తర్వాత భారత్‌లో కివీస్ గెలవడం ఇదే తొలిసారి. ముందుగా భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 284 పరుగులు చేసింది.

# ఉదయం వేళల్లో గుండెపోటు ప్రమాదం ఎక్కువ ..!



అమరావతి పల్లె వెలుగు :

**-వయసుతో సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్ట్ తో ఆకస్మిక మరణాలు.**

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 15-01-2026

# డ్రోన్ కెమెరాతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట



**మహానంది,పల్లె వెలుగు**



డ్రోన్ కెమెరాతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నామని మహానంది ఎస్ఐ ఎన్ .రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె, నంది పల్లె తదితర గ్రామాల్లోని బహిరంగ ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ..సంక్రాంతి పండుగ ముసుగులో జరిగే కోడి పందేలు, పేకాట జరుగు అనుమానిత ప్రదేశాల్లో డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. కోడిపందాలు, పేకాట ఆడటం చట్టారీత్యా నేరం అన్నారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సాంప్రదాయాలను గౌరవిస్తూ పండుగను జరుపుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# శాంతినగర్ లో వాటర్ పైప్ లైన్లు ఏర్పాటు

**కొలిమిగుండ్ల విలేఖరి ( పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్:-**



కొలిమిగుండ్లలోని శాంతినగర్ వీధుల్లో వాటర్ పైపులైను ఏర్పాటు పనులు ప్రస్తుతం నిర్వహిస్తూ ఉన్నట్లు సర్పంచి జినుగు శివరాముడు మంగళవారం తెలిపారు. కొండపేట పరిసరాల్లో జలజీవన్ మిషన్ పథకం సంబంధించి నూతన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణము పూర్తి అయింది. ఆ ట్యాంకు నుండి శాంతినగర్ లోని పలు వీధుల్లోకి త్రాగునీరు సరఫరా చేసేందుకు ట్యాంకు వద్ద నుండి కాలనీలోని వీధుల్లోకి వాటర్ పైపులైన్లు అక్కడక్కడ గేట్ వాల్స్ అమర్చి పైపులైన్ల ఏర్పాటు పనులు పూర్తి అవుతు ఉన్నాయని ఆయన తెలిపారు. దీంతో జలజీవన్ మిషన్ పథకం వాటర్ ట్యాంక్ నుంచి శాంతినగర్ కాలనీలోని అన్ని వీధుల ప్రజలకు సకాలంలో త్రాగునీరు సరఫరా అవుతుందని సర్పంచి జినుగు శివ రాముడు తెలిపారు. అలాగే ఇదే వాటర్ ట్యాంక్ నుండి నాయనపల్లి రోడ్డు కాలనీ ప్రజలకు, చల్లా కాలనీ ప్రజలకు కూడా వాటర్ పైప్లైన్ కనెక్షన్లు ఏర్పాటు చేసి త్రాగునీరు సరఫరా చేస్తామని సర్పంచి జినుగు శివరాముడు తెలిపారు.

# ఏజీపీ అడ్డగాళ్ల వెంకటేశ్వర్లును పరామర్శించిన టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) అడ్డగాళ్ల వెంకటేశ్వర్లు ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ పై నుంచి కిందపడి గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన చేయి ఫ్రాక్చర్ కావడంతో ప్రస్తుతం ఆయన బైర్మల్ స్ట్రీట్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) మిట్నాల రాజేశ్వర్ రెడ్డి బుధవారం వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ పోటీలు

**విజేతగా నిలిచిన లెజెండ్స్ జట్టు,రన్నర్స్ కప్ అందుకున్న వారియర్స్ జట్టు.**
**బహుమతి ప్రదానం చేసిన డాక్టర్ రవి కృష్ణ, మౌలాలి రెడ్డి.**
**ఉపాధ్యాయుల లో ఉత్సాహం నింపడానికి పోటీల నిర్వహణ: షావలి రెడ్డి.**





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ అధ్యాపక బృందానికి గత రెండు రోజులుగా శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. బహుమతి ప్రదానోత్సవానికి నంద్యాల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, రాఘవరెడ్డి అతిధులుగా పాల్గొని విజేత జట్టుకు,రన్నర్స్ జట్టుకు,వ్యక్తిగత ప్రతిభ చూపిన క్రీడాకారులకు ట్రోఫీలు,జట్టు సభ్యులకు పతకాలు అందజేసి అభినందించారు. లెజెండ్స్,వారియర్స్ పేర్లతో రెండు జట్లుగా ఏర్పడి ఐదు క్రికెట్ లీగ్ మ్యాచ్ లు నిర్వహించగా,మూడు మ్యాచ్ లలో విజేతగా నిలిచిన లెజెండ్స్ జట్టు గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ట్రోఫీ కైవసం చేసుకున్నారు. ఆ కెప్టెన్ షేక్షావలి రెడ్డి జట్టు సభ్యులతో కలిసి ట్రోఫీని అందుకున్నారు. వారియర్స్ కెప్టెన్ సుబ్బారావు, జట్టు సభ్యులతో కలిసి రన్నర్స్ ట్రోఫీ అందుకున్నారు.వ్యక్తిగత ప్రతిభకు మ్యాన్ అఫ్ ది సిరీస్ రాజు, బెస్ట్ బ్యాట్స్ మన్ గా షాహిన్ షా, బెస్ట్ బౌలర్ గా అనిల్ ట్రోఫీలు,నగదు బహుమతులు అందుకున్నారు. భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తామని శ్రీ గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్ స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి అంపైర్లు,ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

**-పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి**

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జనవరి 14**





సంక్రాంతి పండుగ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబమని, మహిళల సృజనాత్మకతకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి అన్నారు. మంగళవారం గ్రామంలో ఆయన ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందిన బుర్ర మౌనిక, ద్వితీయ బహుమతి పొందిన రేణిగుంట్ల నవ్య, తృతీయ బహుమతి పొందిన రేణిగుంట్ల శ్రీవాణిలకు మెమొంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఆనాదిగా మన పూర్వీకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారితో కలిసి సంతోషంగా గడిపేందుకు పండుగలను రూపొందించారని తెలిపారు. ముఖ్యంగా మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైనదని, మహిళల సందడితో గ్రామాలు, పట్టణాలు కళకళలాడుతాయని పేర్కొన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రజలందరూ కలిసికట్టుగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజలు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వి భి,జి రామ్ జి చట్టాన్ని రద్దుచేయాలి





**-మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి**

**గూడూరు పల్లెవెలుగు జనవరి 14**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబి,జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గూడూరు మండలంలో చనుగొండ్ల,కే నాగలాపురం, గుడిపాడు గ్రామాలలో విబి,జి రాంజీ చట్టానికి సంబంధించిన గెజిట్ పత్రాలను నాయకులు భోగిమంటల్లో వేసి దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు రవి, అయ్యన్న, రామాంజనేయులు, గుంటప్ప, రాముడులు మాట్లాడుతూ..కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చాక తనకి ఇష్టమైన రీతిలో పరిపాలన కొనసాగిస్తున్నదని,2005 లో జాతిపిత మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకము పేరుతో వచ్చిన చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ పేరును తొలగించి ఆ స్థానంలో కేంద్ర ప్రభుత్వం విబి,జి రాం జి పేరుతో కొత్త చట్టాన్ని తెచ్చిందని, నూతన చట్టంతో దేశంలోని 20 కోట్ల మంది పేద ప్రజలకు ఉపాధి పని కి హామీ లేకుండా పోతుందని, 2005 నుండి ఇప్పటిదాకా మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులు జరిగిన గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన తో పాటు సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం తో పాటు భూస్వామ్య వర్గంతో బేరమాడే శక్తి పేదలకు కల్పించిందని, వలసలు నివారించడంలో చట్టం పేదలకు ఎంతో దోహద పడిందని, చట్టం వలన లక్షలాదిమంది పేదల భూములు అభివృద్ధి చెందాయని, కరోనా వలన దేశమంతా చిన్న భిన్నమైన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం కోట్ల మంది ప్రజలకు ఉపాధి చూపించి అన్నం పెట్టిందనీ, ఆంధ్రప్రదేశ్లో వేలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి కేంద్ర ప్రభుత్వం ఆ చట్టంలోని కీలకమైన అంశాలకు గ్యారెంటీ లేకుండా చేసిందని, అదేవిధంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90% వాటా, రాష్ట్ర ప్రభుత్వం 10% వాటా నిధులు ఉపాధి హామీకి ఇచ్చేవారని, నూతన చట్టం లో కేంద్ర ప్రభుత్వం 60% వాటా రాష్ట్ర ప్రభుత్వం 40% వాటా నిధులు ఇచ్చేలాగా చేసిందని, దీనివలన రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడేలాగా చేస్తున్నదని, 73,74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు పని హక్కును కాలరాస్తూ, నూతన చట్టం చేసిందని, భవిష్యత్తులో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతున్న అని, నూతన చట్టం వల్ల దేశంలోని కోట్లాదిమంది పేద ప్రజలకు తీవ్రమైన నష్టం జరుగుతోందని, పేద ప్రజలకు అన్యాయం చేసే వివి జిరాంజీ చట్టాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని లేని పక్షంలో పేద ప్రజలను ఏకం చేసి ఉద్యమాలు చేపడతామని వారి హెచ్చరించారు.... కార్యక్రమంలో విజయ్, సత్యాలు, దేవరాజు, సుంకన్న, గోపాల్, బాలు, మరియు ఉపాధి కార్మికులు పాల్గొన్నారు,

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499

# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయాలి





గూడూరు పల్లెవెలుగు జనవరి14

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోట్లను రద్దు చేయాలని కార్మికుల పాత చట్టాలను అమలు చేయాలని గూడూరులో సిఐటియు మండల నాయకులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నాయకులు,కార్మికులు లేబర్ కోడ్ ల గెజిట్ కాపీలను భోగిమంటలవేసి దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్ మాట్లాడుతూ.. బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో కార్మికులు తమ హక్కుల కోసం పోరాటాలు చేసి 44 రకాల కార్మిక హక్కుల చట్టాలను సాధించుకోవడం జరిగింది, నాటినుండి కార్మికులు తమ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి తమ వేతనాలను తమ హక్కులను సాధించుకున్నారని, కానీ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలోని ప్రభుత్వ రంగాలను, అదాని, అంబానీ లాంటి బడా కార్పోరేట్ పెట్టుబడుదారులకు ప్రైవేటుపరం చేయడానికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయని, 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి కేవలం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని,లేబర్ కోడ్ ల వలన కార్మికులు తమ హక్కులన్నీ కోల్పోతారని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అన్ని రాష్ట్రాల కన్నా ముందే మోడీ మెప్పుకోసం. గతంలో క్యాబినెట్ సమావేశంలో 10 గంటల పని విధానం అమలు చేయడానికి తీర్మానం చేయించిందని,రాష్ట్రవ్యాప్తంగా ఈ తీర్మానాన్ని కార్మికులు వ్యతిరేకించడంతో, రాష్ట్ర ప్రభుత్వం పునరాలచనలు పడిందని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు కార్మికులకు అన్ని రకాలుగా న్యాయం చేస్తామని చెప్పి. ఓట్లు వేయించుకొని అధికారం వచ్చినాక కార్మికుల సమస్యలు పట్టించుకోకపోగా కార్మికులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేసి పాత కార్మిక చట్టాలను అమలు చేయకపోతే కార్మికులతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన అన్నారు, కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు మద్దిలేటి, మధు, మల్లికార్జున, భూత రామాంజనేయులు, గోపి, శేఖర్, మోహన రంగడు, ఆటో యూనియన్ మండల అధ్యక్షుడు రాజు, పాముల శివ, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

# మాచాని శివశంకర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 14

శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవస్థానం ఎమ్మిగనూరు జాతర లో అక్రమ వసూళ్లు చేస్తున్నారని కొందరు నోరు పారేసుకున్నారు 2014 నుండి డబ్బులు పెంచుకోకుండా దాదాపు 12 సంవత్సరాలు పెంచలేదు కొందరి వర్తకులు అబద్ధాలు మాట్లాడుతూ ఇలా చెప్పడం మంచిది కాదని తెలియజేస్తూ జాతర బ్రహ్మోండంగా జరిపినారని తెలియజేస్తూ ఈరోజు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ మాచాని శివ శంకర్ పుట్టినరోజు సందర్భంగా జాతరలోని వర్తకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తేరు మేటిదారులకు 2012 నుండి నాలుగు సార్లు పెంచడం జరిగింది అయితే కూడా జాతర వైభవం ఎక్కడ తగ్గించకుండా మా సొంత డబ్బులతో నిర్వహిస్తూ ఆ తర్వాత వచ్చిన దాన్ని తీసుకోవడం జరుగుతుంది. దీనికి ఎండోమెంట్ ఈవో గారి ప్రమేయం ఉండదు.

# ఎద్దుల బండ లాగు పోటీలను ప్రారబించిన టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు







పల్లె వెలుగు బండి ఆత్మకూర్.

బండి ఆత్మకూరు మండలం పెద్ద దేవలాపురం గ్రామం నందు సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఎద్దుల బండ లాగు పోటీలను బేడా బుడగజంగాల రాష్ట్ర అధికార ప్రతినిధి, బండి ఆత్మకూరు మండలం తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జి మరియు నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు మరియు వారి కుమారుడు టీడీపీ యువ నాయకుడు తాటికొండ మహేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 60వేల రూపాయలు, రెండవ బహుమతిగా 45వేల రూపాయలు, అలాగే మూడవ బహుమతిగా 30వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమనన్ని ఏర్పాటు చేసిన గ్రామస్తులను ఆయన ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద దేవలాపురం గ్రామస్తులు విష్ణుశర్మ, కృష్ణ నాయక్, సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, టీచర్ రామారావు, ఎల్లస్వామి, భూమా గోపాల్ రెడ్డి మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

-పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి






మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జనవరి 14

సంక్రాంతి పండుగ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబమని, మహిళల సృజనాత్మకతకు ముగ్గుల పోటీలు వేదికగా నిలుస్తాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి అన్నారు. మంగళవారం గ్రామంలో ఆయన ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి పొందిన బుర్ర మౌనిక, ద్వితీయ బహుమతి పొందిన రేణిగుంట్ల నవ్య, తృతీయ బహుమతి పొందిన రేణిగుంట్ల శ్రీవాణిలకు మెమెంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఆనాదిగా మన పూర్వీకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారితో కలిసి సంతోషంగా గడిపేందుకు పండుగలను రూపొందించారని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఆనాదిగా మన పూర్వీకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారితో కలిసి సంతోషంగా గడిపేందుకు పండుగలను రూపొందించారని తెలిపారు. ముఖ్యంగా మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైనదని, మహిళల సందడితో గ్రామాలు, పట్టణాలు కళకళలాడుతాయని పేర్కొన్నారు.ముఖ్యంగా మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగ ఎంతో విశిష్టమైనదని, మహిళల సందడితో గ్రామాలు, పట్టణాలు కళకళలాడుతాయని పేర్కొన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రజలందరూ కలిసికట్టుగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ప్రజలు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్టీఆర్ కబడ్డీ పోటీలు విజయతగా పాల్తూరు రన్నర్స్ గా బొమ్మనహాల్



పల్లె వెలుగు

రాయదుర్గం ఇంచార్జ్ రాయదుర్గం తాలూకాలోని బొమ్మనహాళ్ మండలం కేంద్రంలో హైస్కూల్ ప్రాంగణంలో 12వ తేదీ ప్రారంభమైన కబడి పోటీలు 13వ తేదీన ముగిసాయి ఈ పోటీలలో దాదాపు 30 టీములు పాల్గొన్నట్టు తెలిపారు ఇందులో భాగంగానే బుధవారం సెమీఫైనల్ ఫైనల్ మ్యాచులు జరగడం జరిగింది ఇందులో ఫైనల్ కు విడపనకల్ మండలం పాల్తూరు బొమ్మనహల్ రెండు టీములు చివరివరకు హోరాహోరీ గా తలబడ్డాయి చివరకు బొమ్మను హాల్ టీం పై పాల్తూరు ఘన విజయం సాధించింది విజయం సాధించిన పాల్తూరు టీంకు రన్నర్స్ గా నిలిచిన బొమ్మనహల్లి టీములకు ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ జనసేన పార్టీ రాయదుర్గం తాలూకా అధ్యక్షుడు మంజునాథ్ గౌడ్ టిడిపి ముఖ్య నాయకుడు ముల్లంగి నారాయణస్వామి పయ్యావుల అనిల్ టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి ఉ తశీకల్లు మల్లిహరే సముద్రం తిప్పేస్వామి గోనెహాళ్ రమేష్ బొమ్మనహల్ ఎస్ఐ నబి రసూల్ ట్రోఫీలు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 75 మద్యం బాటిల్లు స్వాధీనం కేసు నమోదు



దొర్నిపాడుజనవరి 14 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడుమండలంలోని డబ్ల్యూ గోవిం దిన్నేగ్రామానికి చెందిన కానాల మహేష్ అనే వ్యక్తి వద్ద నుండి తన సిబ్బందితో దాడి చేసి75 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేష్ అనే వ్యక్తి తన ఇంటి ఆవరణలో మద్యం బాటిల్లనుఉంచుకొని విక్రయిస్తుండగా తన సిబ్బందితో దాడి చేసి 70 ఓల్డ్ అడ్మిరల్ బాటిల్లను అదేవిధంగా ఎం సివిస్కీ 5 బాటిల్లను,స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు, మద్యం బాటిళ్లు నిల్వ ఉంచడం, విక్రయించడం నేరమన్నారు, కఠినమైన చర్యలతో పాటు కేసు లు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు ఆయన వెంట దాడిలో ఎ,స్,ఐ రంగయ్య మదార్ వలి, సురేంద్ర, సర్వోత్తమ్ పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
గురువారం 15-01-2026

# గ్రామ పంచాయతీలకు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన సర్పంచ్

క్యాతరాజు కవిత-లింగమూర్తి

మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి జనవరి 14



సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం అంకుశాపురం గ్రామ సర్పంచ్ క్యాతరాజు కవిత-లింగమూర్తి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని, అంతేకాకుండా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పినట్టుగానే ఎన్నికల తర్వాత అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ..అభివృద్ధి విషయంలో కూడా రాజీపడకుండా నిధులను కేటాయిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ఇటీవలే సన్నవడ్లు పండించిన ప్రతి రైతు ఖాతాలో 500 బోనస్ చెల్లింపులు, ఇప్పుడు గ్రామపంచాయతీలకు నిధుల కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. అలాగే మొగుళ్ళపల్లి మండలంలోని ప్రజలందరికీ ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# భక్త మహాశయులకు అందరికీ భోగి మరియు మకర సంక్రాంతి శుభాకాంక్షలు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

గత నెల డిసెంబర్ 16వ తారీకు నుంచి ధనుర్మాసం ప్రారంభమైనది. సూర్య భగవానుడు ధనుర్రాశి నుంచి మకర రాశి లోకి ప్రవేశించేంతవరకు ఈ ధనుర్మాసం నిర్వహిస్తారు. అనగా జనవరి 14 వ తారీకు వరకు ధనుర్మాసం ఉంటుంది. ఈ ధనుర్మాసంలో శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు అనునిత్యం శ్రీ భూ లక్ష్మీ దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకము, తిరుమంజనం, గణపతి హోమం, సుదర్శన హోమం, ధన్వంతరి హోమం, నరసింహ స్వామి మూల మంత్ర హోమం, మరియు ప్రత సాయంత్రం మధుర వాగ్వసంత డాక్టర్ దీవి హయగ్రీవా చారి గారిచే తిరుప్పావై ప్రవచనములు మరియు తిరుప్పావడ సేవ, అష్టోత్తర శత కలశాభిషేకం, మరియు వైకుంఠ ఏకాదశి ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఆఖరి ఘట్టంగా ఈనెల 14వ తారీకు అనగా నేడు బుధవారం రోజు భోగి పండుగ సందర్భంగా శ్రీ భగవత్ సేవా సమాజ వారు లోక కళ్యాణార్థం గోదారంగనాధుల కల్యాణ మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. అంతేకాకుండా ఈ ధనుర్మాసంలో నిత్యం





తిరుప్పావై ప్రవచనములు కూడా ఈరోజుతో పరి సమాప్తం అగును. ఈ కళ్యాణోత్సవంలో మధుర వాగ్వసంత డాక్టర్ దీవి హయగ్రీవా చారి ఈ కళ్యాణ మహోత్సవం గురించి భక్తులకు ఎంతో వివరంగా అర్థంతో వివరించడం జరిగినది. వచ్చినటువంటి భక్తాదులు అందరికీ శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదములు నోసింగిరి. అదేవిధంగా సంక్రాంతి పండుగ సందర్భంగా అనగా రేపు 15/01/2026 గురువారం సూర్యభగవానుడు ధనుర్రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే దాన్నే మకర సంక్రమనం అంటారు.. అదేవిధంగా మనమందరము ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తున్నాము. ఇందులో భాగంగా శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దివ్య మహా రథోత్సవం లోక కళ్యాణార్థం ఉదయం 9 గంటలకు ప్రారంభమగును. నంద్యాలలో ఈ రథోత్సవ కార్యక్రమం శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయం. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొని ఆ దైవ అనుగ్రహం పొంద వలెనని శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆకాంక్ష.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



వెల్దండ జనవరి 14 పల్లె వెలుగు దినపత్రిక:

మండలంలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే మైసయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ కమ్మగోని వెంకటయ్య గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 10 వేలు, సర్పంచ్ దన్ సింగ్ నాయక్ రూ.3 వేల రూపాయలు అందజేశారు.భాదిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దన్ సింగ్ నాయక్, ఉప సర్పంచ్ సహదేవ్ యాదవ్, సీనియర్ నాయకులు తిరుపతి గౌడ్, బచ్చన్న గౌడ్, బుచ్చయ్య, రామకృష్ణ, మహేష్ గౌడ్, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుంపు మాస్టర్ ఆర్ట్స్ గౌరవాన్ని తక్కువ చేయడం దుర్మార్గం జనసేన నేత లక్ష్మయ్య ఆగ్రహం

పోరుమామిళ్ల, జనవరి 14 ( పల్లె వెలుగు)



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు కుంపు మాస్టర్ ఆర్ట్స్‌పై ఉన్న ఆసక్తి, ప్రమేయం పట్ల రాష్ట్రవ్యాప్తంగా అభిమానులు, క్రీడాభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్న వేళడ ఆ అంశాన్ని కూడా రాజకీయ విమర్శలకు వాడుకోవడం దురదృష్టకరమని పోరుమామిళ్ల మండల జనసేన నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. "టైగర్ ఆఫ్ మాస్టర్ ఆర్ట్స్" అనే బిరుదు పవన్ కళ్యాణ్‌కు ఎవరు ఇచ్చారు, ఎప్పుడు ఇచ్చారు మాకు తెలియదంటూ వైయస్సార్సీపీ నేత అంబటి రాంబాబు ఎటకారంగా మాట్లాడటం పూర్తిగా అనుచితమని ఆయన మండిపడ్డారు. (టైగర్ ఆఫ్ మాస్టర్ ఆర్ట్స్) అనే బిరుదు డాక్టర్ సయ్యద్ మహమూద్ సిద్ధిక్ మహమూది గురువు ద్వారా పొందడం జరిగింది. సమాజంలో క్రీడలు, మార్షల్ ఆర్ట్స్‌కు ప్రోత్సాహం ఇచ్చే వ్యక్తిత్వాన్ని గుర్తించి వచ్చిన గౌరవాన్ని ఇలా తక్కువ చేసి మాట్లాడడం రాజకీయ సంస్కృతికి మచ్చతెచ్చే విధంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ అనేది కేవలం రాజకీయ నాయకుడే కాకుండా యువతకు స్ఫూర్తినిచ్చే వ్యక్తి అని, కుంపు వంటి మాస్టర్ ఆర్ట్స్‌ను ప్రోత్సహించడం ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం వంటి విలువలను ముందుకు తీసుకెళ్తున్నారని శీలంశెట్టి లక్ష్మయ్య తెలిపారు. అలాంటి ప్రయత్నాలను అభినందించాల్సిన స్థితిలో, చీప్ కామెంట్స్ చేయడం వైయస్సార్సీపీ నేతల రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా, వ్యక్తిగత గౌరవాన్ని, ప్రజాభిమానాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదని, ఆయన అన్నారు.

# నూతన విత్తన చట్టాన్ని రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్

కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్):- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకుడు సంజీవులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న ఈరోజు అవుకు మండలం ఓబులాపురం గ్రామములో రైతులతో సమావేశం వేయడం జరిగింది. ఈ సమావేశమునకు ఈ అధ్యక్షులుగా నాగ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పై నాయకులు మాట్లాడుతూ 11 సంవత్సరాలు బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యవసాయం నల్ల చట్టాలను తెచ్చి మరియు నూతన విత్తన చట్టాన్ని అమలు చేయాలని ఉచిత విద్యుత్ పథకాన్ని ఎత్తివేసి విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించి ఆలోచన విరమించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి జి రామ్ జి అని పెట్టడం దుర్మార్గం ఎందుకంటే గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకొని వలసలు నివారించడానికి ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి పొందుతున్న ప్రజానీకానికి



జిరాంజీ పేరు పెట్టి ఇటు ఉపాధి కూలీలను మరియు మహాత్మా గాంధీని మరొకసారి హత్య చేశారు అని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ పలకాన్ని మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంగానే కొనసాగించాలని అన్నారు. కేంద్రం ప్రభుత్వం ఏది చెప్తే అది తూచా తప్పకుండా అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రి గారు. ఈ సంవత్సరం ఆరంభం నుంచి రైతులు విత్తనాల కొరకు కాంప్లెక్స్ ఎరువుల కొరకు ముఖ్యముగా యూరియా రైతులకు అందకుండా బ్లాక్ మార్కెట్లకు తరలించి సొమ్ము చేసుకుంటున్న రాజకీయ నాయకులు. ప్రేక్షక పాత్ర వహిస్తున్న వ్యవసాయ అధికారులు. ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకొని రేగంబగళ్లు కష్టపడి పండించిన పంటలకు రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేని వ్యవసాయ అధికారులు. గిట్టుబాటు ధర దళారులకు స్టాక్ నిల్వ చేసుకోవడానికి ప్రభుత్వ గిడ్డంగులను అధికార నాయకులకు ఎవరికి చెప్పితే వారికి కేటాయించడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నల్ల చట్టాల వల్ల మరియు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులకు ఇవ్వరా అన్యాయం జరుగుతుంది కనుక వీటన్నిటిపై రైతు సంఘం ఆధ్వర్యంలో రాబోయే రోజులలో ఈ మండలాలలో రైతు సంఘం ఏఐకేఎస్ ఏర్పాటు చేసుకొని రైతుల కోసం పోరాడతామని అన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఏఐకేఎస్ 15 మంది సభ్యులతో నూతన కమిటీని వేయడం జరిగింది. అధ్యక్షులుగా ఐ.దస్తగిరి కార్యదర్శిగా దీ.మద్దిలేటి సహాయ కార్యదర్శిగా డి రామాంజనేయులు గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో కె రమణ అందే రమేష్ చైతన్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో ముగ్గుల పోటీలు బహుమతుల ప్రధానం

వెల్దండ జనవరి 14 పల్లె వెలుగు దినపత్రిక:



నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు యువతులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రంగులతో సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ముగ్గులు వేశారు.అదేవిధంగా .. బండోనిపల్లి సర్పంచ్ ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.బొల్లంపల్లిలో నిర్వహించిన బీపీఎల్ ప్రీమియర్ లీగ్ క్రీడాకారులకు 110 జెర్సీలు అందజేశారు.అలాగే ముగ్గుల పోటీలో పాల్గొన్న 51 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ. 2 వేలు, ద్వితీయ బహుమతి రూ. 15 వందలు, తృతీయ బహుమతి 1వేయి రూపాయలు.. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, వార్డు సభ్యులు పురుషోత్తం చారి, గోసుల కొండయ్య, రంగనాథం, మసిగుండ్ల వెంకటేష్, గుద్దేటి కిష్టాల్, ముదిగొండ రమేష్, మారేపల్లి శ్రీను, రేవల్లి రాజు నాయకులు పూరి వజ్రా లింగం, కొయ్యల పుల్లయ్య,ఎండి రషీద్, క్యాసరపు వెంకటయ్య, భయ్యా మల్లయ్య, మాడుగుల శంకరయ్య, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గంగరాతి శేఖర్, జంగిలి ఆనంద్, మట్ట భరత్ గౌడ్, ఎండి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా భోగి వేడుకలు

మహానంది, పల్లె వెలుగు

మహానంది పుణ్యక్షేత్రంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భోగి పండుగ వేడుకలను వైభవంగా నిర్వహించారు. బుధవారం వేద పండితులు రవిశంకర అవధాని వేదమంత్రాలతో స్వామి అమ్మవార్లను కొలువు తీర్చి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మహానంది క్షేత్రానికి వచ్చిన భక్తులతో పాటు, మహానంది గ్రామానికి చెందిన చిన్నారులకు సామూహిక భోగిపండ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో భోగి పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి, నీలకంఠ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైల మహా క్షేత్రంలో సంప్రదాయ బద్ధంగా భోగి మంటలు





**పల్లె వెలుగు శ్రీశైలం.**
శ్రీశైలంలో సంస్కృతీ సంప్రదాయ పరిరక్షణలో భాగంగా దేవస్థానం ఈ రోజు వేకువజామున "భోగిమంటలు" కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రధాన ఆలయ మహాద్వారం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించబడింది. కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ.వి. రమణ, ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసులు, శ్రీస్వామివారి ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, పలువురు అర్చకస్వాములు తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈనాటి కార్యక్రమంలో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం సంప్రదాయబద్ధంగా పిడకలు, ఎండుగడ్డి, వంటచెరుకుని వేసి "భోగిమంటలు" వేయబడ్డాయి. సంక్రాంతి సందర్భంగా వేసే భోగిమంటలకు మన సంప్రదాయంలో ఎంతో విశిష్టత ఉంది. ఈ భోగిమంటలు వేయడం వలన దుష్టపీడలు విరగడై, అమంగళాలు తొలగి సకలశుభాలు కలుగుతాయని చెప్పబడుతోంది. ముఖ్యంగా మన సంస్కృతి సంప్రదాయాలపై అందరికీ మరింత అవగాహన కల్పించాలనే భావనతో ఏటా దేవస్థానం ఈ భోగిమంటల కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

# బి జి రామ్ జి జీవోపత్రాలు బోగిమంటల్లో దగ్ధం చేసినకార్మిక నాయకులు

**పల్లె వెలుగు బేతంచెర్ల (జనవరి 14):-**
దేశంలో కోట్లాదిమంది కార్మిక కుటుంబాలను చీకటి పాలు చేసే భూస్వాములకు పెట్టుబడిదారులకు బానిసలుగా బతికేందుకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కో ర్డులను, జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి మహాత్మా గాంధీ పేరు తొలగించి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విబిజీ రాంజీ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎం మధు శేఖర్ డిమాండ్ చేస్తూ జీవో పత్రాలను బేతంచర్ల పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్ నందు సిఐటియు ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు ఆధ్వర్యంలో భోగిమంటల్లో దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక కర్షకుల పట్ల నిరంకుశ ధోరణితో కార్మిక కర్షక ఉద్యోగ ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ప్రజలపై నిరంకుశ పరిపాలన చేస్తుందని వారు విమర్శించారు. రాష్ట్రంలోని కోటమీ ప్రభుత్వంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంకొక అడుగు



ముందుకు వేసి కేంద్రంలో లేబర్ కోడ్లను విడుదల చేసిన వెంటనే రాష్ట్రంలో 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 13 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నామని జీవోలు చేయడం కేంద్రంలోని బిజెపి పార్టీకి కూటమి ప్రభుత్వం వంటపాడడం సరైనది కాదని వారు విమర్శించారు. దేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాజకీయ పార్టీలు పెట్టిన బిక్ష కాదని వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టం అని అన్నారు. దేశంలో రాజ్యాంగం లో ఇప్పటికే కొన్ని చట్టాలను బిజెపి ప్రభుత్వం నీరుగార్చిందని ప్రస్తుతం పథకాన్ని అమలు చేయడంతో భారత రాజ్యాంగాన్ని



కూడా పెట్టుబడిదారులకు భూస్వాములకు అనుకూలంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం తాకట్టు పెడుతుందని వారన్నారు. భవిష్యత్తులో కార్మికులకు కర్షకులకు వ్యవసాయ కూలీలకు అన్యాయం చేసే దుర్మార్గపు చట్టాలను పాలక ప్రభుత్వాలు రద్దు చేసేంతవరకు ఉద్యమ పోరాటాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే భాష,డి రాజు, రామకృష్ణ, రషీద్, టింగు, చిన్న వెంకటేష్, రాజు, సంజీవ రాయుడు, సుబ్బరాయుడు, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు





**ఆదోని (పల్లె వెలుగు):**
స్థానిక నారాయణ పాఠశాలలో, ముందస్తు సంక్రాంతి పండుగను, పాఠశాల ఏజీఎం అయినటువంటి రమేష్ కుమార్ అధ్యక్షతన, ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రమేష్ కుమార్ సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి మాట్లాడారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడంతో మొదలయ్యే ఉత్తరాయణ పుణ్యకాలం, పంటల కోత,ప్రకృతి ఆరాధన,కుటుంబ కలయిక,దానధర్మాల వంటి అనేక అంశాల గురించి చాలా చక్కగా ప్రశంసించడం జరిగింది. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అంటే రైతుల ఆనందానికి, పశువుల పూజకు,కొత్త ఆశలకు,సంప్రదాయాలపునరుజ్జీ వనానికి ప్రతీక అని, సంక్రాంతి అంటే సంప్రదాయాలు, సరదాల సంగమశీ, ముగ్గులు, గంగిరెద్దుల మేళాలు, హరిదాసులు,డూడూ బసవన్నల సందడితో పల్లెటూర్లు ఉత్సాహబరితంగా ఉంటాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు పిల్లల తలమీద భోగి పళ్ళు పోసి వాళ్లను ఆశీర్వదించారు, భోగి మంటల మీద కొత్త ఆహార ధాన్యాలతో చక్కెర పొంగలి తయారు చేసి అందరికీ నైవేద్యంగా సమర్పించడం జరిగింది, కొందరు విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా హరిదాసుల వేషాదరణ వేసి అందరినీ అలరించారు, ముగ్గుల పోటీలు కూడా నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి జయప్రదం చేశారు.

# ఎన్టీఆర్ కబడ్డీ టోర్నీ విజేత 'పాల్తూరు'

**జనవరి 14 పల్లె వెలుగు దినపత్రిక:**
సంక్రాంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో చేపట్టిన నియోజకవర్గస్థాయి ఎన్టీఆర్ కబడ్డీ టోర్నమెంట్‌లో బుధవారం నిర్వహించిన ఫైనల్స్‌లో బొమ్మనహాళ్ జట్టుపై పాల్తూరు జట్టు విజయం సాధించింది. ఎన్టీఆర్ కబడ్డీ టోర్నీ విజేత 'పాల్తూరు' విజేత పాల్తూరు జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న నాయకులు. బొమ్మనహాళ్, సంక్రాంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో చేపట్టిన నియోజకవర్గస్థాయి ఎన్టీఆర్ కబడ్డీ టోర్నమెంట్‌లో బుధవారం నిర్వహించిన ఫైనల్స్‌లో బొమ్మనహాళ్ జట్టుపై పాల్తూరు జట్టు విజయం సాధించింది.

# ములుగు రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు బట్టల పంపిణీ

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 14 (నంది పత్రిక)**



ములుగు జిల్లా ములుగు మండలం జగనన్న గూడెం బోడ రామయ్య గడ్డ గుత్తి కోయగూడెంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 8:00 గంటలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం చేశారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (స్టేట్ బ్రాంచ్) అధ్యక్షుడు జిష్ణు దేవ్ వర్మ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కలెక్టర్, ములుగు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు దివాకర టి.ఎస్. ఐఏఎస్ సూచన మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఏ అప్పయ్య ఆధ్వర్యంలో అభయ ఫౌండేషన్ అందించిన దుస్తులను 20 కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, కోశాధికారి ఎస్.సతీష్, కార్యదర్శి సిహెచ్. రమేష్ ములుగు జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యుడు జి. మహిపాల్ రెడ్డి, ములుగు జిల్లా వాలెంటీర్స్ ఎస్.రవీందర్రెడ్డి,పింగిలి నాగరాజు.సర్పంచ్ ఈక కుమార్, గూడెం పెద్ద మాడవి లింగమూర్తి లతో గూడెంలో నివసిస్తున్న గుత్తి కోయలకు కుర్తాలు, పెట్టీకోట్లు, బ్లౌజ్‌లు, దుప్పట్లు, షార్ట్‌లు, పైజామాలు, ప్యాంటు, షర్టులు, ఇతర రకాల దుస్తులు అందజేయడం జరిగినది ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు చైర్మన్ డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థ గుత్తి కోయగూడాలను అభివృద్ధి చేసే దిశలో వారికి అవసరమగు సామాగ్రిని వస్తువులను అందజేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారికి వివరించారు. అనారోగ్యంగా ఉన్న మహిళను పరీక్షించి త్వరగా ఆసుపత్రికి తీసుకుపోయి చికిత్స అందజేయాలని గూడెం పెద్ద కు తెలియజేసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినారు.కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులతోపాటు గొట్టి కోయ సంఘం పెద్దలు,గోత్తి కోయవాసులు పాల్గొన్నారు.

# ఉప్పల ట్రస్ట్ సౌజన్యంతో అట్టహాసంగా ముగ్గుల పోటీలు

## బహుమతుల ప్రదానం

**వెల్దండ జనవరి 14 పల్లె వెలుగు దినపత్రిక:**



కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా మండలం లోని 32 గ్రామపంచాయతీల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకల సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు అట్టహాసంగా జరిగాయి. మండలం లోని అజిలాపూర్ సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్, బొల్లంపల్లి గ్రామంలో పుట్ట రాజేష్ కుమార్ రెడ్డి, బండోనిపల్లి ఉపసర్పంచ్, మండల ఉపసర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షులు అల్వాల్ యాదవ్, చెదురుపల్లి సర్పంచ్ దన్ సింగ్ నాయక్, ఆయా గ్రామాలలోని బీఆర్ఎస్ నాయకులు విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సిద్ధగోని రమేష్ గౌడ్, ధన్ సింగ్ నాయక్, బండోనిపల్లి ఉపసర్పంచ్ అల్వాల్ యాదవ్ ల ఆధ్వర్యంలో మహిళలకు బహుమతులు అందజేశారు.పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజయ్య, నాయకులు ఉప్పు తిరుమలరావు, రాజు నాయక్, జగదీశ్వర్, గోవర్ధన్, బి. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండాలలో అదనపు కలెక్టర్ ప్రత్యేక పూజలు

**వెల్దండ జనవరి 14 పల్లె వెలుగు దినపత్రిక:**



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం గుండాల గ్రామంలోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా అదన కలెక్టర్ అమరేందర్, శ్రీదేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదన కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పార్వతి పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు. అనంతరం వారిని ఆలయ అర్చకులు చాలు వాళ్ళు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, అర్చకులు కృష్ణయ్య శర్మ , శివశర్మ , నరహరి శర్మ, సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
గురువారం 15-01-2026

## మండలాన్ని విడదీస్తే మరింత ఉద్యమం



(పల్లె వెలుగు):
ఊర్కొండ మం డలాన్ని కల్వకుర్తి డివిజన్‌లోనే కొనసాగించాలని, లేకపోతే మ రింత ఉద్యమిస్తామని జేఏసీ నాయకులు అన్నారు. మండలాన్ని విడదీస్తే మరింత ఉద్యమం ఊర్కొండలో రాస్తారోకో నిర్వహిస్తున్న జేఏసీ నాయకులను అరెస్టు చేస్తున్న కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్ఐ కృష్ణదేవ. రాస్తారోకో చేసిన రిలే దీక్షపరులు. ఊర్కొండ మం డలాన్ని కల్వకుర్తి డివిజన్‌లోనే కొనసాగించాలని, లేకపోతే మ రింత ఉద్యమిస్తామని జేఏసీ నాయకులు అన్నారు. ఐదు రో జులుగా రిలే దీక్షలు కొనసాగు తున్నాయి. దీక్షలో భాగంగా బు ధవారం ఐదవ రోజు జేఏసీ నా యకులు కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదా రిపై బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యకుడు నిరంజ న్‌గౌడ్ ఆధ్వ్యంలో రాస్తారోకో నిర్వహించారు. వా హనదారులతో పాటు ప్రయాణికులకు ఇబ్బం దులు కలుగుతున్నందున కల్వకుర్తి సీఐ నాగా ర్జున, ఎస్ఐ కృష్ణదేవ చేరుకొని నిరసనకారు లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించా రు. అనంతరం వారిని సొంతపూచీకత్తుపై విడు దల చేశారు. కార్యక్రమానికి కల్వకుర్తి జేఏసీ నాయకులు సదానందంగౌడ్, డాక్టర్ బీఆర్ అం బేద్కర్ కళాభవన్ పరిరక్షణ సమితి చైర్మన్ సింగిరెడ్డి పరమేశ్వర్, బహుజన శోభాయాత్ర ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రాధాకృష్ణ, బీజేపీ నాయకులు తాడెం చిన్నా సంఘీభావం ప్రకటించారు. రిలే దీక్షలో శ్యాంసుందర్‌రెడ్డి, నరేందర్ గౌడ్, బుడు మ జంగయ్య, వెంకటేష్, శివ, జంగయ్య, అర విందగౌడ్, నారాయణ్‌రెడ్డి ఉన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం



తిమ్మాజిపేట, జనవరి 14 పల్లె వెలుగు

-నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్

ఆటలు మా నసికోల్లాసానికి దోహపడు తాయని డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్‌ఆటలు మా నసికోల్లాసానికి దోహపడు తాయని డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండ లంలోని శ్రీపురం గ్రామంలో మంగళవారం శ్రీపురం క్రికె ట్ లీగ్ పేరుతో క్రికెట్ పోటీ లు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడుతూ ఆటలు పోటీ కోస మే కాక మానసికోల్లాసానికి ఆడాలని ఆటల్లో గెలుపోటములు సహజమని ఓడిన వారు మళ్లీ గెలవడానికి ప్రయత్నం చేయాలని, అలాగే గెలిచిన వారు ఇంకా మంచిగా రాయడానికి ప్రాక్టీస్ చేయాలని ఆటలు, మానసిక ప్రశాం తతను కాపాడాలి కాని విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఐ గోవర్ధన్, సర్పంచ్ గీతారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటయ్య, చంద్రనా రాయణ, శేఖర్, ఓర్సు బంగారయ్య, కిష్టారెడ్డి, గోపాల్ పాల్గొన్నారు. (క్రీడాకారుడికి ఆర్థిక సాయం. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాల ని వాటికి బానిసలు కావద్దని నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఉమ్మడి పుల్లగిరి గ్రామపంచాయతీ శివారులో బుధవారం యువతకు నిర్వహించిన అవగాహన సదస్సుల్లో పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు మేల్కొనాల ని తమ భవిష్యతు మార్చుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాల న్నారు. రెండు రోజులుగా సర్పంచ్ ముడావత్ నీల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొం దిన వారికి బహుమతులను అందజేశారు. అదే విధంగా జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్‌లో ప్రతిభ ను కనబర్చి బంగారు గెలుపొందిన కొడావత్ తండాకు చెందిన స్వప్నకు కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు గోవింద్‌నాయక్ అందించిన రూ. 45వేలను డీఎస్పీ ద్వారా ఆమెకు అందజేశా రు. ఈ సమావేశంలో సీఐ అశోక్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్‌పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ కబడ్డీ టోర్నమెంట్

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ ఫ్రెండ్లీ టోర్నమెంట్.





ఆదోని (పల్లె వెలుగు):
పట్టణంలోని తిక్క స్వామి దర్గా ఏరియా నందు డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కబడ్డీ ఫ్రెండ్లీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంటును డివైఎఫ్ఐ మాజీ నాయకులు వెంకటేశులు టాస్ వేసి ప్రారంభించారు. ఫ్రెండ్లీ టోర్నమెంట్ క్రీడాకారులను ఉద్దేశించి డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు లక్ష్మన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్,సతీశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, రవి, పట్టణ కార్యదర్శి శశిధర్ తదితరులు యువ క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం టోర్నమెంట్ ఉద్దేశించి వీరు మాట్లాడుతూ నిత్యం విద్యార్థి,యువజన, నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ మరోపక్క యువకులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సంక్రాంతి పండుగలు, స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన విప్లవ వీర యువకిశోరాల వర్ధంతులు, జయంతులు సందర్భంగా ఇలాంటి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆదోని పట్టణంలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా సరైన ఆట స్థలాలు లేకపోవడంతో చాలామంది యువత క్రీడలకు దూరం అవుతున్నారని వారు అన్నారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే క్రీడాకారుల పట్ల ప్రేమ చూపుతున్నట్లు రాజకీయ పార్టీల నాయకులు నటిస్తున్నారని వారు గుర్తు చేశారు. క్రీడల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని వారు అన్నారు. ఇలాంటి ఫ్రెండ్లీ టోర్నమెంట్ సందర్భంగా యువకులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తూ సమాజానికి తెలియజేసే పద్ధతుల్లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ క్రీడలను ప్రోత్సహించేందుకు ఇలాంటి ఆటలు పోటీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ యువకులు వినోద్, నాగరాజు, వీరేష్, మహబూబ్, అజయ్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సెవెన్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్







ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన వెల్లాల మధుసూదన్ శర్మ.

ఆదోని (పల్లెవెలుగు):-
మున్సిపాలిటీ పరిధిలోని 35వ న్యూ అమరావతి నగర్ కాలనీ గ్రౌండ్ నందు సెవెన్ సర్కిల్ క్రికెట్ టోర్నమెంటును బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రికెట్ ఆటగాళ్లను ఉద్దేశించి మధుసూదన శర్మ మాట్లాడుతూ మా వార్డులోని న్యూ అమరావతి నగర్ కాలనీలో మొట్ట మొదటి సారిగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతోందని మధుసూదన శర్మ తెలిపారు. ఆటగాళ్ళందరు క్రికెట్ ఆటను ఆదర్శవంతంగా తీసుకుని ఒకరికొకరు స్నేహభావంతో కలిసిమెలిసి ఆడాలని, ఆటలో గెలుపు ఓటములు సర్వసాధారణం అని ఎవరు కూడా ఆవేశాలకు లోనుకాకుండా క్రికెట్ ను ఆస్వాదించాలని కోరారు. ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా ఈ టోర్నమెంట్ జరిగితే ముందు ముందు మరిన్ని టోర్నమెంటులను నిర్వహిస్తామని మధుసూదన శర్మ తెలిపారు. ఈ కార్యక్రమములో గట్టుభాషా, పరుశురాం, శ్రీనివాస్, మారి, నాగేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలో సామూహిక భోగిపండ్లు











పల్లె వెలుగు శ్రీశైలం..
శ్రీశైల దేవస్థానంలో భోగిపండుగను పురస్కరించుకుని దేవస్థానం సామూహిక భోగిపండ్ల కార్యక్రమాన్ని నిర్వహించింది. చిన్న పిల్లలకు ఈ భోగింపండ్లు వేయబడ్డాయి. స్థానికులతో పాటు పలు ప్రదేశాల నుంచి వచ్చిన యాత్రికుల చిన్నారులకు కూడా భోగిపండ్లను పోయడం జరిగింది. ఈ భోగిపండ్ల కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ.వి. రమణ, చిటిబొట్ల భరద్వాజశర్మ, దేవకి వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసులు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు శ్రీ కె. శివప్రసాద్ స్వామి, స్థానాచార్యులు (అధ్యాపక), శ్రీ యం. పూర్ణానందరం, సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావు, పలువురు అర్చకస్వాములు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ గొబ్బెమ్మలు, గొబ్బిపాటలు, హరిదాసులు, చలిమంటలు మొదలైన వేడుకలతో సంక్రాంతి పండుగ తెలుగు సంప్రదాయాలతో ఎంతగానో ముడిపడిఉందన్నారు. భోగినాడు ఆచరించే సంప్రదాయంలో చిన్నారులకు భోగిపండ్లను పోయడం అనేది ఒక ప్రధాన సంప్రదాయంగా వస్తోందన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ఆలయప్రాంగణంలో జరుపుకుంటున్న ఈ చిన్నారులందరూ ఎంతో అదృష్టవంతులని తెలిపారు. చిన్నారులందరికీ శ్రీస్వామిఅమ్మవార్ల కృపాకటాక్షాలు ఎల్లవేళలా లభిస్తుండాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ చిన్నారులకు రేగుపండ్లు పోయడంలో పలు వైజ్ఞానిక అంశాలు కూడా యిమిడి ఉన్నాయన్నారు. కాగా కార్యక్రమములో ముందుగా అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని పఠించారు. తరువాత సంప్రదాయాన్ని అనుసరించి గణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారపూజలు నిర్వహించబడ్డాయి. పూజాదికాల తరువాత రేగుపండ్లను, పూలరేకులతో కలిపి పిల్లలపై వేయడం జరిగింది. ఈ భోగిపండ్లను వేయడం వలన పిల్లలకు పీడలు తొలగి, దృష్టిదోషాలు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని చెప్పబడుతోంది. ఇంకా ఈ భోగింపడ్ల గురించి ఎన్నో విశేషాలు కూడా ఉన్నాయి. తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. పిల్లలపై భోగిపండ్లను వేయడం వలన బ్రహ్మరంధ్రం ప్రేరేపించబడుతుందని, దాంతో మెదడు ఉత్తేజాన్ని పొంది పిల్లలలో జ్ఞానశక్తి పెరుగుతుందని కూడా చెబుతారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# శ్రీశైల మహా క్షేత్రంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు

**రెండవ రోజు ఆది దంపతులు కైలాసవాహ న సేవ పై భక్తులకు దర్శనం ఇచ్చారు**

పల్లె వెలుగు శ్రీశైలం

శ్రీశైల మహా క్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకుని పంచాహ్నిక దీక్షతో ఏడు రోజులపాటు నిర్వహింపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు మూడవనాడైన ఈ రోజు శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిగాయి. ఉత్సవాలలో భాగంగానే యాగశాల యందు శ్రీచండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణంకోసం జపాలు, పారాయణలు చేయడం జరిగింది. తరువాత మండపారాధనలు, పంచావరణార్చనలు, రుద్రహోమం కార్యక్రమాలను ఆగమశాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోషకాలపూజలను, హోమాలను జరిపించిన తరువాత జపానుష్టానాలు జరిపించబడతాయి. కైలాసవాహన సేవ ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఈ రోజు సాయంకాలం శ్రీ



స్వామిఅమ్మవార్లకు కైలాసవాహనసేవ జరిపించబడుతుంది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకారమండపంలో కైలాసవాహనంపై వేంచేపు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడతాయి. తరువాత పురవీధులలో గ్రామోత్సవం జరిపించబడుతుంది. గ్రామోత్సవములో జానపద కళారూపాల ప్రదర్శన, కోలాటం తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేయబడింది. నేటి కార్యక్రమాలు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు శ్రీ



స్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, చండీశ్వర పూజ, మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్టానాలు, రుద్రహోమం, సాయంకాలం నిత్య హవనాలు, బలిహరణలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ ఉత్సవాలలో భాగంగా నేడు సాయంకాలం శ్రీ స్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ జరిపించ బడుతుంది. ముగ్గుల పోటీలు సంక్రాంతి సందర్భముగా నేడు మహిళలకు ముగ్గులపోటీలు కూడా నిర్వహించబడుతున్నాయి. ప్రధానాలయగోపురం ఎదురుగా గంగాధర మండపం వద్ద ఈ పోటీలు నిర్వహించబడుతాయి.

# రాంపురం జాతరకు సర్వం సిద్ధం16న మహా రథోత్సవం



**టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై.సీతారామిరెడ్డి**

**ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైస్సార్సీపీ నేతలు వై.ప్రదీప్ రెడ్డి.వై.ధరణిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు. హాజరు కానున్న ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు**

మంత్రాలయం పల్లె వెలుగు జనవరి 14

మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం గ్రామంలోని తుంగభద్ర నది తీరంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి మహా రథోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. పెద్దాయన టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై.



సీతారామిరెడ్డి , ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , వైస్సార్సీపీ నేత లు వై. ప్రదీప్ రెడ్డి , వై. ధరణి రెడ్డి నేతృత్వంలో జాతర ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. 16వ తేది శుక్రవారం జరిగే మహా రథోత్సవం కు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి అయ్యాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలతో పాటు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యే లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకానున్నారు. లయ చరిత్ర ఆనాడు శ్రీరాముడు అరణ్యవాసం చేస్తూ తుంగభద్ర నది తీరంలో పర్యటించారు. ప్రాంతకాల పూజ నిమిత్తం సైకత లింగాన్ని పూజలు గావించారు. శ్రీ రాముడిచే ప్రతిష్టంచబడిన లింగమే రామలింగేశ్వరుడిగా అవతరించాడని ప్రతి ఏటా కనుమ రోజున



రామలింగేశ్వరుడి జాతర, మహా రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. అందరూ ఆహ్వానితులే: వై. సీతారామిరెడ్డి వై. బాలనాగిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు, మంత్రాలయం ఎమ్మెల్యే. శ్రీ రామలింగేశ్వర స్వామి మా ఊరి దైవం. జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నాం. రథయాత్రను పురస్కరించుకుని ఆలయానికి రంగులద్దీ, విద్యుత్ దీపాలతో అలంకరణ చేశాం. ఉత్సవానికి అందరూ ఆహ్వానితులే. వేడుకలకు హాజరైన వారికి ప్రత్యేక భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలని కోరుతున్నా.

# మేడారం మహా జాతర ఆరంభం



**మేడారంలో వైభవంగా గుడిమెలిగే పండుగ**

**మహాజాతర ఆరంభానికి సంకేతంగా శుద్ధి పండుగ సమ్మక్క-సారలమ్మ గుడుల్లో ప్రత్యేక పూజలు**

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 14 ( పల్లె వెలుగు )

తాడ్వాయి మండలంలోని మేడారంలోసమ్మక్క-సారలమ్మ మహాజాతర తొలి ఘట్టం బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. మహాజాతర ఆరంభానికి సంకేతంగా నిర్వహించే గుడి మెలిగే (శుద్ధి పండుగ) కార్యక్రమాన్నిసంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంతో మేడారం మహాజాతరకు అధికారికంగా శ్రీకారం చుట్టినట్టుగా భక్తులు భావిస్తున్నారు. సమ్మక్క గుడిలో కొక్కర కృష్ణయ్య, సిద్ధమైన మునిందర్ పూజారులుగావ్యవహరించగాకన్నేపల్లిసారలమ్మ గుడిలో కాక సారయ్య పూజారిగా ప్రత్యేకపూజలునిర్వహించారువనదేవతల మహాజాతర మొదలుకాబోతున్నదనే సంకేతంగా గుడిమెలిగే పండుగను శాస్త్రోక్తంగా నిర్వహించడం మేడారం



సంప్రదాయం. తెల్లవారు జామునే పూజారులు లేచి అలుకుపోతలు చేసి, ఇంటిల్లిపాది శుభ్రం చేసుకుని, తలంటు స్నానం చేసి శుద్ధిగా తయారయ్యారు. అనంతరం గుడి వద్దకు చేరుకుని పాత గుడిపై ఉన్న గడ్డిని తొలగించారు. ఆపై అడవికి వెళ్లి గుట్టగడ్డిని తెచ్చి గుడిపై కప్పారు. ఇది దేవతలకు నూతన ఆహ్వానం పలికినట్లుగా పూజారులు వివరిస్తున్నారు. గుడిలోని పూజా సామాగ్రిని పూర్తిగా శుద్ధి చేసి, రంగురంగుల ముగ్గులతో గుడి ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. అనంతరం సమ్మక్క, సారలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. మొదలైనట్టుగా భావిస్తూ భక్తుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ నెల 21న మండె మెలిగే పండుగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పూజారులుతెలిపారు. అనంతరం నాలుగు రోజుల పాటు మేడారంలోసమ్మక్క-సారలమ్మ మహాజాతర అంగరంగ వైభవంగా జరగనుంది. ఈసారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు వనదేవతలను దర్శించుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారం మహాజాతర-2026 ఘనంగా నిర్వహించనున్నారు.

# పనులు పూర్తికాక..సాగునీరందక



భామిని, జనవరి14 పల్లె వెలుగు

వంశధర వరద నీటి మళ్లింపు కోసం చేపట్టిన పనులకు మోక్షం లభించడం లేదు. భామిని, పసుకుడి, లివిరి, బాలేరు, ఘనసర ప్రాంతాల్లో పిల్ల కాలువలు ఏర్పాటు చేస్తే మండలంలో పది వేల ఎకరాలకు సాగునీరందనుంది. అయితే గత వైసీపీ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించలేదు. దీంతో రైతులంతా కూటమి సర్కారుపై ఆశలు పెట్టు కున్నారు. సింగిడి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గేట్, పిల్ల కాలువ పనులు పూర్తి చేసి.. వచ్చే ఖరీఫ్‌కైనా సాగునీరు అందించాలని వారు కోరుతున్నారు.

**ఇదీ పరిస్థితి..**

-భామిని మండలంలో 1962లో నేరడి బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఒడిశా రాష్ట్ర సర్కారుతో చర్చలు జరిపింది. అయితే ఫలితం లేకపో యింది. ఒడిశా అభ్యంతరాలు తెలపడంతో నేరడి బ్యారేజీ నిర్మాణం కొలిక్కి రాలేదు. దీంతో దాని స్థానంలో వరద నీటి మళ్లింపు కోసం కాలువ నిర్మించాలని 2005లో ప్రతిపాదించారు. జలయజ్ఞంలో భాగంగా ఫేజ్-2, స్టేజ్-2 కింద రూ.వెయ్యి కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. అయితే అనివార్య కారణాలతో నిర్మాణం పూర్తికావడం లేదు. ప్రభుత్వాలు, అధికారులు మారడం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, మరోవైపు ఆశించిన స్థాయిలో వంశధారకు వరదలు రాకపోవడం, దీనికితోడు వరద కాలువ ముఖ ద్వారం వద్ద ఇసుక మేటలు వేయడంతో నీరు మళ్లడం లేదు. ఈ కారణంగా భామిని మండలంలో పాటు శ్రీకాకుళం జిల్లాలో లక్షలాది ఎకరాలకు సాగునీరండం లేదు. దీంతో ఏటా రైతన్నలు వరుణుడిపై ఆధారపడి పంటలు సాగు చేసుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం వరద కాలువ పనుల వ్యయం రూ.2,400 కోట్లకు పెరిగింది. గత ఆరేళ్లుగా పనులేవీ జరగడం లేదు. వరద కాలువలో వంశధార నీటి ప్రవాహం కలగానే మిగిలింది.

# మన్యానికి పండుగ కళ



పార్వతీపురం, జనవరి14 పల్లె వెలుగు

మన్యం'లో పండుగ కళ తొణికిసలాడుతోంది. అందరి లోనూ సంక్రాంతి జోష్ నెలకొంది. గురువారం పెద్దల పండుగను వైభవంగా జరుపుకునేందుకు అంతా సిద్ధమయ్యారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 'మన్యం'లో పండుగ కళ తొణికిసలాడుతోంది. అందరి లోనూ సంక్రాంతి జోష్ నెలకొంది. గురువారం పెద్దల పండుగను వైభవంగా జరుపుకునేందుకు అంతా సిద్ధమయ్యారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తమ పూర్వీకులను పూజించి ఆపై కొత్త దుస్తులతో ముస్తాబవ్వాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఇప్పటికే చుట్టాలు, బంధువులు, స్నేహితులతో ప్రతి ఇల్లు కళకళలాడుతోంది. చిన్నారులు సందడి చేస్తున్నారు. యువకులు కేరింతలు కొడుతున్నారు. ఆటలు, పాటలతో ఆకట్టుకుంటున్నారు. గాలిపటాలు ఎగరేస్తున్నారు. యువతులు ముంగిళ్లకు రంగురంగుల రంగవల్లులతో కొత్తదనాన్ని తీసుకొచ్చారు. ముగ్గుల్లో గొబ్బెమ్మలు పెట్టి సంప్రదాయాలను అనుసరించారు. మరోవైపు సంక్రాంతి చుట్టాలుగా ప్రతి ఇంటికీ వచ్చే హరిదాసులు, డూడూ బసవన్నల హడావుడి అంతా ఇంతా కాదు. వీరిని అందరూ అనుసరిస్తూ సెల్ఫీలు దిగుతున్నారు. కాగా బుధవారం కూడా పార్వతీపురం, పాల కొండ, సాలూరు ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వేస్టేషన్ కిటకిటలాడాయి. త్వరగా స్వగ్రామాలకు చేరుకో వాలన్న ఉత్సాహం ప్రయాణికుల్లో కనిపించింది. పండుగకు కావాల్సిన పిండివంటల సామగ్రి, పూజా సామాన్ల కొనుగోలుతో మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. దుస్తుల షాపులది మరింత ప్రత్యేకం. జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయల్లో వ్రస్త వ్యాపారం జరిగింది. కోడి పందేలు కూడా గుట్టుగా జరుగుతున్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారా పందేలు జరిగే స్థలం నిర్ణయించుకుంటున్నారు. పందేలకు దిగేవారు తప్పితే ఇతరులకు ఈ సమాచారం తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. అయితే పోలీసులు కూడా గట్టి నిఘా పెట్టారు. డ్రోన్‌లతోనూ పర్యవేక్షిస్తున్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
గురువారం 15-01-2026




# ఉపాధిహామీ పథకాన్ని రక్షించుకోవాలి

**భగత్‌నగర్, జనవరి 14 పల్లె వెలుగు**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, పేదలకు ఉపాధి కల్పించే ఈ పథకాన్ని రక్షించుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం సమా వేశంలో మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, పేదలకు ఉపాధి కల్పించే ఈ పథకాన్ని రక్షించుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వర్ణ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం సమా వేశంలో మాట్లాడారు. రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17, 18 తేదీల్లో జిల్లాలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ప్రచార జాతాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు, కార్మిక, కూలీ చట్టాలపై వివరిస్తామన్నారు. రైతు వ్యతిరేక విత్తన బిల్లు, విద్యుత్ సంస్కరణ చట్టాలను రద్దు చేసేవరకు ఉద్యమిస్తామన్నారు. స్వామి నాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు, సీటు ప్లస్ 50శాతం కనీస మద్దతు ధర వచ్చేలా చట్టం చేయాల్సింది పోయి, కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు అనుకూలంగా విత్తన బిల్లులను కేంద్రం తీసుకొచ్చిందని ఆరోపిం చారు. రైతులకు ఉరితాళ్లు బిగించే విద్యుత్ సంస్కరణ చట్టం తెచ్చిందన్నారు. ఉపాధిహామీ పథ కంలో మహాత్మాగారొధీ పేరును తొలగించి వీబీజీ రాంజీ అనే పేరుతో చట్టం చేయడం సరైందికాదన్నారు. ఉపాధి గ్యారంటీ చట్టాన్ని తీసేసి స్పాన్సర్ స్కీము గా తయారు చేశారన్నారు. గ్రామ సభ ద్వారా గతంలో పనుల ఎంపిక జరిగే దని, ఇపుడు ప్రభుత్వమే పనులను ఎంపిక చేస్తుందని అన్నారు. తద్వారా గ్రామీణ సమస్యలు మరింత పేరుకుపోతాయ న్నారు. రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం మోపుతోందన్నారు. వీబీజీ రామ్ చట్టంలో కేంద్రం 60 శాతం నిధులు ఇస్తుందని రాష్ట్రంలో 40శాతం భరించా లని, కొత్త చట్టంలో పేర్కొనడం రాష్ట్రాల హక్కులను హరించడమేనని అన్నారు.

# కాంట్రాక్టర్లకు మహా జాతర కాసుల పండుగ...!

**మేడారంలో అభివృద్ధి పనులపై వెల్లువెత్తుతున్న ప్రశ్నలు. ఒకే కాంట్రాక్టర్ గుప్పిట్లో కీలక పనులన్నీ. ప్రతి జాతరలో పెద్ద మొత్తంలో పెరుగుతున్న ఎస్టిమేషన్లు. అభివృద్ధి పనుల్లో కొరవడుతున్న నాణ్యతా ప్రమాణాలు. ఈసారి కూడా అభివృద్ధి పనుల్లో స్పష్టమైన లోపాలు. హడావుడిగా పూర్తి చేసి.. అంతా తూతూ మంత్రంగా చేసేస్తారా..? పెదవి విరుస్తున్న మేడారం సమ్మక్క సారలమ్మ భక్తులు.**





**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 14 ( పల్లె వెలుగు )**

రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే తెలంగాణ రాష్ట్ర ఆదివాసీల మహాకుంభమేళా మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఇప్పుడు భక్తుల విశ్వాసం కంటే కాంట్రాక్టర్ల లాభాలకే పెద్ద వేదికగా మారుతోందన్న ఆరోపణలు స్థానికంగా గట్టిగా వినిపిస్తున్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతరను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ ప్రతి సారి వేల కోట్ల ప్రజాధనాన్ని వెచ్చిస్తోంది. కానీ ఆ నిధుల వినియోగంపై ప్రశ్నలు మాత్రం ప్రతి జాతరతో మరింత బలపడుతున్నాయి. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న అభివృద్ధి పనులు కొందరు బడ కాంట్రాక్టర్లకు వరంగా మారాయని, అధికారులను గుప్పిట్లో పెట్టుకుని ప్రతి జాతరలో పనుల అంచనాలు పెంచుతూ కోట్ల రూపాయలను జేబుల్లోవేసుకుంటున్నారనే ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లో చేపట్టే కీలక అభివృద్ధి పనులు ప్రతిసారి ఒకే బడ కాంట్రాక్టర్ చేతికి వెళు తున్నాయని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఏడు కోట్ల రూపాయల అంచనాలు ఉన్న పనుల్లో పెద్ద మొత్తం సదరు కాంట్రాక్టర్ జేబులోకే వెళ్తొందని, జాతర వస్తే చాలు ఎస్టిమేషన్లు ఆకాశాన్ని తాకుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనుల్లో కనీసం 10 శాతం లాభం తనకే దక్కేలా అధికారులతో పావులు కదుపుతున్నాడన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఫలితంగా భక్తులకు అవసరమైన మౌలిక వసతులు సరిగా లేకపోవడం, నాణ్యత లోపించడం పట్ల భక్తుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వమే చేయలేదా..? మేడారం జాతరలో అత్యంత కీలకమైన ప్రాంతమైన జంపన్న వాగుపై భక్తుల కోసం స్నాన ఘట్టాలు, తాత్కాలిక నీటి సరఫరా, బట్టలు మార్చుకునే గదులు, ఇసుక చెక్ డ్యామ్లు, మోటర్లు, పైపులు ఏర్పాటు చేయడానికి ప్రతి జాతర కోట్ల రూపాయలను టెండర్ల రూపంలో వెచ్చిస్తున్నారు. అయితే రాష్ట్రంలో మిషన్ భగీరథ, రూరల్ వాటర్ సప్లై, ఇరిగేషన్ వంటి శాఖలు ఉన్నప్పటికీ ఈ పనులన్నీ ప్రైవేటు కాంట్రాక్టర్లకే అప్పగించడం వల్ల ప్రభుత్వానికి తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతోందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఒకే జాతరకు ఖర్చయ్యే నిధులతో ప్రభుత్వమే మోటర్లు, పైపులు కొనుగోలు చేసి ఆయా శాఖల ఉద్యోగులతోనే పనులు చేపట్టితే కోట్ల రూపాయల ప్రజాధనం ఆదా చేయవచ్చని వారు సూచిస్తున్నారు.పాత వస్తువులకు ప్రతి ఏడాది కొత్త రంగు మేడారం జాతర పనుల్లో దాదాపు 10 శాతం కీలక పనులు జంపన్న వాగు పరిసరాల్లోనే జరుగుతున్నాయి. ఈ పనులకు ప్రతిసారి టెండర్లు పిలుస్తున్నప్పటికీ ఒకే వ్యాపారి టెండర్లుదక్కించుకుంటున్నాడని స్థానికులు చెబుతున్నారు. అతను గత జాతరలో కొనుగోలు చేసిన మోటర్లు, పైపులు, ఇతర పరికరాలను ప్రతి జాతర సమయంలో మళ్లీ అమర్చడం, జాతర పూర్తయ్యాక అవేపరికరాలను ఊడదీసుకుని తీసుకెళ్లడం పరిపాటిగా మారిందని ఆరోపిస్తున్నారు. మినీ జాతర, మహాజాతర వచ్చినప్పుడల్లా అదే పాత పరికరాలకు కొత్త రంగు పూసి, కొత్తవని చూపించి కోట్ల రూపాయల బిల్లులు వేస్తున్నాడని భక్తుల మధ్య తీవ్ర చర్చ జరుగుతోంది. ఈసారి కూడా అభివృద్ధి పనుల్లో అదే తరహా లోపాలు కనిపిస్తున్నాయని భక్తులు పెదవి విరుస్తున్నారు. ప్రతిసారి అతనికే ఎందుకు/ జాతర వస్తే చాలు జంపన్న వాగు పరిసరాల్లో జరిగే కీలక పనులన్నీ అదే బడ కాంట్రాక్టర్కు ఎలా దక్కుతున్నాయి? పాత వస్తువులే వాడుతున్నప్పుడు ఖర్చులు ఏటేటా ఎందుకు పెరుగుతున్నాయి? నాణ్యత ప్రమాణాలు ఎందుకు కనిపించడం లేదు? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానంచెప్పాల్సిందేననిస్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ ఇచ్చే కమీషన్లకే ఆశపడి అధికారులు ప్రతిసారి అతనికే టెండర్లు కట్టబెడుతున్నారని, ప్రజాధనం జేబులోకి వెళ్లిపోతుందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడారం జాతర పనులపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి పారదర్శకత తీసుకురావాలని, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ములుగు జిల్లా ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల అందజేత







**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 14 (పల్లె వెలుగు)**

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సర్పంచ్. ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ అధ్యక్షతన రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున స్పందించి భారీ స్థాయిలో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. అనంతరం విజేతలను ప్రకటించి బహుమతులను ప్రతిభ కనబరిచిన మహిళలకు అందజేశారు. లిప్రధమ విజేత ముంజ జాబిలి.కి 2000 రూపాయల విలువైన బహుమతిని గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా బహుకరించారు.లిద్వితీయ విజేతగా తంగళ్ళపల్లి సుష్మ. కు ఉప సర్పంచ్ మామిడి అశోక్ ముదిరాజ్ వెయ్యి రూపాయల విలువ చేసే బహుమతిని అందజేశారు. తృతీయ విజేత గొట్టేముక్కుల సంధ్య కు మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ వేముల సమ్మిరెడ్డి 500 రూపాయల లువైనబహుమతినిఅందజేశారు.మరియు అదనంగా ముగ్గురిని సెలెక్ట్ చేసి వారికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది అలాగే పాల్గొన్న ప్రతి ఒక్కరు అసంతృప్తికి గురికాకుండా పోటీలో పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి కూడా ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరిగినది. ముగ్గుల పోటీలో ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలుగా నిలిచిన ముగ్గురికి ఒక్కొక్కరికి 500 రూపాయల నగదు పురస్కారాన్ని స్థానిక బ్రాహ్మణి స్కూల్ ప్రధానాచార్యులు కర్ర రాజేందర్ రెడ్డి బహుకరించడం గెలుపొందిన ముగ్గురు విజేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొట్టెపాక శ్రీనివాస్ , ఉసికమల్ల మనోహర్ , కడాసుల లక్ష్మణ్, నక్క రోజా రాణి , శానవేణి లావణ్య , ముంజ రజిత , కరోబార్ కొంకరెక్కల సురేందర్ , సిబ్బంది మరియు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మాదాసు శ్రీను ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి ,నాయకులు జక్కుల మొగిలి , తంగళ్ళపల్లి శ్రీనివాస్ , మోర రాజమౌళి, మరియు ఈ కార్యక్రమానికి. న్యాయ నిర్ణేతలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు జక్కుల వెంకటస్వామి, మట్టేవాడ రమేష్ , ఎనగందుల శంకర్ , కార్యక్రమ వ్యాఖ్యాతగా ఉపాధ్యాయులు గొట్టెముక్కుల రాకేష్ కుమార్. గ్రామ పెద్దలు, నాయకులు, పురప్రముఖులు,విద్యావంతులు, మహిళలు, యువకులు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సందడే సందడి

**శ్రీకాకుళం, జనవరి 14 పల్లె వెలుగు**

**-జిల్లా వ్యాప్తంగా ఘనంగా భోగి**

**-ఆలయాల్లో గోదాదేవి కల్యాణం**

**-నేడు మకర సంక్రాంతి**



సంక్రాంతి వచ్చింది.. సందడి తెచ్చింది.. పల్లె, పట్టణాలు కొంగొత్త శోభను సంతరించుకున్నాయి. జిల్లా ప్రజలు బుధవారం భోగి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ప్రతిఒక్కరూ తలస్నాన మాచరించి భోగి మంట వేశారు. ముందుగా తయారుచేసిన పిడకలను భోగి మంటల్లో వేశారు. సాయంత్రం చిన్నారుల తలపై తల్లిదండ్రులు భోగి పండ్లు పోసి బాలరిష్టాలు పోయి ఆరోగ్యంగా ఉండాలని దీవించారు. రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు ఆకట్టుకున్నాయి. వివిధ ఆలయాల్లో గోదాదేవి కల్యాణోత్సవాన్ని కన్నులపండువగా జరిపారు. కేంద్రమంత్రి కింజ రాపు రామ్మోహన్‌నాయుడు శ్రీకాకుళంలోని తన స్వగృ హంలో కుటుంబంతో సహా భోగి జరుపుకొన్నారు. మకర సంక్రాంతిని గురువారం వైభవంగా జరుపుకొనేందుకు అంతా సిద్ధమయ్యారు. పండుగకు కావాల్సిన పిండివంటల సామగ్రి, పూజా సామాన్ల కొనుగోలుతో మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. వస్త్ర, నగల దుకాణాలు కిక్కిరిసిపోయాయి. గురువారం ఉదయం పెద్దలను పూజించి మొక్కులు తీర్చుకోనున్నారు. కోటబొమ్మాళిలో మంగళవారం కూటమి నేతలు నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. భోగి మంటతో ఆరంభమైన వేడుకలు రంగవల్లులు, ఆటలపోటీలతో సందడిగా మారాయి. చిన్నారుల భరత నాట్యం చూపర్లను ఆకట్టుకుంది. తెలుగు సంస్కృతిని చాటిచెబుతూ, రైతులకు మేలు చేకూరాలని ప్రార్థిస్తూ పుష్యలక్ష్మికి ప్రత్యేక పూజలు చేశారు.

# సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

**ఎల్లారెడ్డిపేట, జనవరి 14 పల్లె వెలుగు**



రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్- అలైవ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని సీఐ శ్రీనివాస్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్ గ్రామంలో బుధ వారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాహుల్‌రెడ్డి, సర్పంచ్ నాగ రాజు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. చందుర్తి : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై రమేష్ అన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# 18న మేడారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల రాక

-సన్నాహాల్లో జిల్లా యంత్రాంగం.
-భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు.
-19న మేడారం గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం.
-రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.





ములుగు జిల్లా బ్యూరో, జనవరి 14 ( పల్లె వెలుగు)

ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు మేడారానికి రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం మేడారం హరిత హోటల్‌లో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మేడారం చేరుకున్న అనంతరం అక్కడే బస చేయనున్నారని, 19వ తేదీన శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణ పనుల ప్రారంభోత్సవం చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. 18వ తేదీన రాష్ట్ర స్థాయి యంత్రాంగం మొత్తం మేడారంలోనే ఉండనున్నందున, ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అధికారులను కోరారు. 18వ తేదీ ఆదివారం కావడం, పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ముగియడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని, ఆ దృష్టితో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మేడారం అభివృద్ధి పనుల్లో సహకరిస్తున్న జిల్లా అధికారులు, వారి బృందాలకు, జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు మంత్రి తెలిపారు.ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ముఖ్యమంత్రి రాక సందర్భంగా ప్రోటోకాల్, బందోబస్తు, వసతి, సాంస్కృతిక కార్యక్రమాలు, జాతర ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. హెలిప్యాడ్ నిర్వహణ పనులను ఆర్ అండ్ బీ శాఖకు అప్పగించారు. మేడారం జాతరతో పాటు గద్దెల ప్రాంగణ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీపీఓను ఆదేశించారు. ముఖ్యమంత్రి, వీఐపీ ప్రోటోకాల్ బాధ్యతలను ఆర్డీఓ వెంకటేష్కు అప్పగించారు. అలాగే ఆదివాసీ సంస్కృతి ప్రతిబింబించేలా ధింసా, కోయ, గుస్సాడి, కొమ్ము కోయ తదితర సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి భద్రత, రూట్ మ్యాప్, పార్కింగ్, గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్ పర్యవేక్షించనున్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు



/పాలకొల్లు టౌన్,జనవరి 14 పల్లె వెలుగు

పాలకొల్లులో భోగి పండుగరోజు బుధవారం మన దేశ సంస్కృతి, సంప్రదాయలను ప్రతిభింబించే విధంగా సంక్రాంతి సంబరాలు ఆకట్టుకున్నాయి. మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో ఆరు రోజులుగా కొనసాగుతున్న సంక్రాంతి సంబరాలు బుధవారం రాత్రితో ముగిశాయి. స్థానిక బీఆర్ఎంవీఎం హైస్కూల్ గ్రౌండ్‌లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో మహిళలకు ముగ్గుల పోటీలు, దివంగత ఆడిటర్ కలిదిండి రామరాజు పేరుతో జరిగిన ఎమ్మెల్యే కప్ జాతీయ స్థాయి పురుషులు, మహిళలకు కబడ్డీ పోటీలు వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా గ్రౌండ్‌లో పల్లె వాతావరణం తలపించే విధంగా పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు, భార్య సూర్యకుమారి, కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ కుమార్, వియ్యాల వారు యిర్రింకి సూర్యసత్యనారాయణ, కరుణామణి దంపతులతో కలిసి ప్రాంగణం అంతా సందడి చేశారు. పాలకొల్లు పట్టణం, పాలకొల్లు, పోడూరు, యలమంచిలి మండలాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలు నియోజక వర్గస్థాయిలో ముగ్గులు వేశారు. విజేతలకు ప్రథమ బహుమతి కౌరు జలదుర్గకు ఎల్ఈడి టీవీ, ద్వితీయ బహుమతి దాడి భీమేశ్వరిదుర్గకు ఫ్రిజ్, ఇంకా చింతా నాగేశ్వరి, ఆడారు లక్ష్మీదుర్గ,గంటా నాగమణి, సీహెచ్ నాగలక్ష్మి, మామిడి శెట్టి దుర్గా భవానీ, పితాని ఓంకార విద్య, కొండేటి జ్యోతి, గుడిమెట్ల బాల గాయత్రి గ్రైండర్లు అందుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, పెద్ద ఎత్తున బాణసంచా కాల్పులు జరిపారు.

# 18న సీఎం పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై మంత్రి ప్రత్యేక దృష్టి





-ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతిబింబంగా ల్యాండ్ స్కేపింగ్.
-క్యూ లైన్ కాంప్లెక్స్ పనులు పూర్తి చేయాలి.
-రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క.

ములుగు జిల్లా బ్యూరో, జనవరి 14 (పల్లె వెలుగు)


ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో, జాతర పనుల పురోగతిని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్వయంగా క్షేత్రస్థాయిలోపరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఆమె మేడారం గద్దల ప్రాంగణం చుట్టూ కొనసాగుతున్నల్యాండ్‌స్కేపింగ్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగామంత్రిమాట్లాడుతూ,ఆదివాసీగిరిజన సంప్రదాయాలుప్రతిబింబించేలా ల్యాండ్‌స్కేపింగ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో ఔషధ వనమూలికలు, ఇప్ప పువ్వు వంటి సంప్రదాయానికి ప్రాధాన్యమైన మొక్కలను నాటుతున్నట్లు తెలిపారు. ఈ మొక్కలను మంత్రి సీతక్కతో పాటు జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ప్రత్యేకంగా ఎంపిక చేసినట్లు వివరించారు. ల్యాండ్‌స్కేపింగ్ పనులు తుది దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు.అదేవిధంగా సమీపంలో నిర్మాణంలో ఉన్న క్యూ లైన్ కాంప్లెక్స్ పనులను మంత్రి పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని ఈఈ పంచాయతీ రాజ్ అధికారిని మంత్రి సీతక్క ఆదేశించారు. భక్తుల సౌకర్యాల దృష్ట్యా పనుల్లో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఈ ఓ వీరస్వామి, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 'ఏఐ'తో అంత భయపడొద్దు

పల్లె వెలుగు

ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే భయం. కృత్రిమ మేధ (ఏఐ) దెబ్బతో ఉద్యోగాలు పోతున్నాయి. మనుషులు చేసే పనులన్నీ ఇక ఏఐ ఆధారిత రోబోలే చేస్తాయని..అయితే ఏఐ గురించి... కృత్రిమ మేధతో పోయే ఉద్యోగాలు తక్కువే..ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్‌ద. వాషింగ్టన్: ఇప్పుడు ఎక్కడ చూసినా ఒకటే భయం. కృత్రిమ మేధ (ఏఐ) దెబ్బతో ఉద్యోగాలు పోతున్నాయి. మనుషులు చేసే పనులన్నీ ఇక ఏఐ ఆధారిత రోబోలే చేస్తాయని..అయితే ఏఐ గురించి మరీ అంతగా భయపడాల్సిందేమీ లేదని 'ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్' తెలిపింది. గత ఏడాది అమెరికాలో ముఖ్యంగా టెక్ కంపెనీల్లో దాదాపు 1.25 లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారు. వీరిలో ఐదింట నాలుగు వంతుల ఉద్యోగాలు పోవడానికి ఆర్థిక, మార్కెట్ పరిస్థితులే కారణం తప్ప, ఏఐ కారణం కాదని ఈ నివేదిక తెలిపింది. కేవలం 4.5 శాతం ఉద్యోగాల తీసివేతలకు మాత్రమే ఏఐ కారణమని స్పష్టం చేసింది.

# నేటి కార్టూన్...



# మేడారం జాతర కోసం భూములు ఇచ్చిన రైతులకు ఇళ్ల పట్టాల పంపిణీ

-రైతులకు న్యాయమైన పరిహారం, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన.
-పారదర్శకంగా భూసేకరణ పూర్తి చేసిన అధికారులకు అభినందనాలు.



ములుగు జిల్లా బ్యూరో, జనవరి 14,(పల్లె వెలుగు)

మేడారం జాతర ఏర్పాట్ల కోసం తమ భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బుధవారం మేడారం ఐటీడీఏ అతిథి గృహంలో రైతులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారం శాశ్వత అభివృద్ధి కోసం ప్రభుత్వం కోరగానే స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భూములు ఇచ్చిన రైతులను తాము ఎప్పటికి గుర్తుంచుకుంటమన్నారు. మేడారం జాతర కోసం భూములు ఇచ్చిన ప్రతి రైతుకు న్యాయమైన పరిహారం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా కేంద్రానికి సమీపంలోని ఇంచర్ల ప్రాంతంలో, జాతీయ రహదారి వద్ద ఇళ్ల పట్టాలను కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా మేడారం జాతర సందర్భంగా వారికి షాపుల కేటాయింపును కూడా చేపట్టి, అన్ని విధాలాఆదుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.మేడారం భూసేకరణ పనులను పూర్తిగా పారదర్శకంగా, నమ్మకంగా పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఆర్డీఓ వెంకటేష్లను మంత్రి సీతక్క ఈ సందర్భంగా అభినందించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ ప్రక్రియ విజయవంతమైందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్ర, ఆర్డీఓ వెంకటేష్, భూములు కోల్పోయిన రైతులు, పూజారులు, ఆదివాసీ సంఘాలు, మేడారం గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

గురువారం 15-01-2026










































printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com